నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

1

ఆదివారం డిసెంబర్ 01, 2024

www.navatelangana.com



వ్యవస్థాపకతను ప్రోత్సహించడమే ధ్యేయం..

బీవీఆర్ సైయెంట్ సీఈవో డాక్టర్ పాటుకచ్చి సుధాకర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

ఇంజనీరింగ్ విద్యార్థుల్లో వ్యవస్థాపకతను ప్రోత్సహించడమే మాధ్యేయమని బీవీఆర్ సైయెంట్ సీఈవో డాక్టర్ పాటుకచ్చి సుధాకర్ తెలిపారు. శనివారం మడికొండలోని సైయెంట్ టెక్నాలజీస్‌లో బీవీ మోహన్‌రెడ్డి స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంట్రప్రిన్యూవర్‌షిప్ (బీవీఆర్‌సైయెంట్) సహకారంతో 'ఇన్‌స్పిరేషన్ టూ ఎంట్రప్రిన్యూవర్‌షిప్' మాస్టర్ క్లాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సైయెంట్ సీఈవో డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడానికి, అవకాశాలను సృష్టించడానికి ఇంజనీరింగ్ ఒక ప్రక్రియ అని తెలిపారు. సాంకేతిక నైపుణ్యాలకు మాత్రమే సంబంధించింది కాదని, సమస్యల పరిష్కారానికి సరికొత్త ఆలోచనతో ముందుకొచ్చే ఒక పదునైన ఆలోచనకు దారి వేస్తుందన్నారు. సాధారణ ఆలోచన పరిధి దాటి పెద్ద పెద్ద సమస్యలకు పరిష్కారం చూపే మార్గదర్శకులుగా వారు నిలవాలనేదే మా ఆశ అని గుర్తు చేశారు. సృజనాత్మకత, రూపకల్పన పట్ల అభిరుచిని పెంచితే తర్వాత తరం ఇంజనీర్లను సాంకేతికత, వ్యాపార సమాజంలో అగ్రగామిగా తయారుచేయొచ్చన్నారు. సైయెంట్ ఫౌండేషన్ యొక్క ధాతృత్వ సేవలు, ప్రాథమిక విద్య, జీవనోపాధి నైపుణ్యాలు, డిజిటల్ అక్షరాస్యత, సృజనాత్మకత, వ్యవస్థాపక నిర్మాణ సామర్థ్యం, కమ్యూనిటీ డెవలప్‌మెంట్, ఆరోగ్య సంరక్షణలో గణనీయమైన మార్పులు తీసుకురావడంలో తోడ్పడ్డాయన్నారు. సైయెంట్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా 33 ప్రభుత్వ పాఠశాలలకు సాయం చేస్తుందన్నారు. 21 వేల మంది విద్యార్థులను నాణ్యమైన విద్యనందించడంలో కృషి చేస్తుందన్నారు. ఈఫౌండేషన్ ద్వారా సాయం పొందుతున్న పాఠశాలల్లో దాదాపు 22 స్కూల్స్ తెలంగాణలోనే వున్నాయన్నారు. ఈఫౌండేషన్ చొరవతో సైయెంట్ స్కిల్ సెంటర్ ఏర్పాటు చేసి గ్రామీణ, పట్టణ నిరుద్యోగ మహిళలకు సాధికారత కల్పిస్తుందన్నారు. 10 వేల మంది మహిళలు సరైన శిక్షణతో ఇప్పటికే స్థిరమైన జీవనోపాధి పొందారన్నారు. ప్రతియేటా దాదాపు 2 వేల మంది మహిళలు, విద్యార్థినులు ఉపాధి పొందుతున్నారన్నారు. ఎంతో సృజనాత్మకతతో కూడుకున్న ఈ సెషన్ సరికొత్త ఆలోచనలను ప్రాక్టికల్ టూల్స్‌ను, వ్యూహాలను అందించి విద్యార్థులు వ్యవస్థాపక వెంచర్ల ఏర్పాటు భవిష్యత్తుగా ఎంచుకునేలా ప్రోత్సహించింది. నిపుణుల ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆలోచన, డిజైన్ థింకింగ్‌తో కూడిన రూపకల్పన, వ్యాపార ప్రణాళిక, వ్యూహరచన, వనరులను కనుగొనడం, వ్యవస్థాపనలో నాయకత్వం వంటి అంశాల గురించి చర్చించారు. 25కుపైగా ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థినీ విద్యార్థులు 120 మందికిపైగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బీవీఆర్ సైయెంట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సునీల్‌కుమార్ మక్కెన తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేఖను కలిసిన ముస్లిం మత పెద్దలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖా మంత్రి కొండా సురేఖను శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో 36వ డివిజన్ కు చెందిన నాయకులు ముస్లిం మత పెద్దలు కలిశారు. ఈసందర్భంగా చింతల్ ప్రాంతంలోని ఉర్దూ మీడియం పాఠశాలకు సంబంధించి పెండింగ్ బిల్లులను, ముస్లిం పిల్లల చదువుకు తోడ్పడాలని కోరారు. అదేవిధంగా కంప్యూటర్ గదుల నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వీరి వినతిపై స్పందించిన మంత్రి కొండా సురేఖ వెంటనే సంబంధిత శాఖ కమిషనర్‌తో మాట్లాడారు. త్వరలోనే నిధులు ఇప్పిస్తానని, పాఠశాలలకు సంబంధించి ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే సహకరిస్తానని హామీ ఇచ్చారు. చింతల్ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు మంత్రి తెలిపారు. ఈసందర్భంగా ముస్లింలు మంత్రి కొండ సురేఖను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సోయల్ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, తాజాముల్, ముస్లిం మతపెద్దలు అలీమ్, అంజాద్, యునుఫ్, అఫ్జల్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

గేటు వాల్వ్‌లో చెత్తా చెదారం...!

పాకురు పట్టి కలుషితమవుతున్న తాగునీరు...

అధికారులు స్పందించి గేట్‌వాల్వ్‌ను శుభ్రం చేయాలి

నవతెలంగాణ- చెన్నారావుపేట



గేటు వాల్వ్‌లో చెత్తా చెదారం పేరుకుపోయి తాగునీరు కలుషితమవుతున్న సంఘటన చెన్నా రావుపేట మండల కేంద్రంలోని కట్టయ్య పల్లె ప్రధాన రహదారి పక్కన శనివారం వెలుగులోకి వచ్చింది. గేటు వాల్వ్‌లో చెత్తాచెదారం పేరుకుపోయి పాకురు పట్టి తాగునీరు కలుషితమవుతుంది. అంతేకాకుండా నల్లాల ద్వారా కలుషితమైన తాగునీరే సరఫరా అవుతుందని కట్టయ్య పల్లె వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే గ్రామపంచాయతీ అధికారులు స్పందించి గేటు వాల్వ్‌ను శుభ్రం చేయించి తాగునీరు కలుషితం కాకుండా చూడాలని కట్టయ్య పల్లె వాసులు కోరుతున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత..

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మండలంలోని బొక్కలగూడెం గ్రామానికి చెందిన వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం తల్లి కుల్ల అరుణ ఆరోగ్య అవసరాల నిమిత్తం రూ.లక్ష సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి లెటర్‌ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్నగౌడ్, నాయకులు భీమానాయక్, కొండేటి బాలకృష్ణ, మరుపట్ల సాయికుమార్, ల్యాబర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు బత్తిని రాజాబాబుతో పాటు పలువురు ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ పూజ

నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ పూజా అన్నారు. పోలీస్ శిక్షణ కళాశాలలో శనివారం ఎండీ.సర్వర్ పదవీ విరమణ అభినందన సభ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ పూజ మాట్లాడుతూ సుదీర్ఘకాలం 42 ఏళ్ల కాలం పాటు పోలీసు శాఖలో వివిధ హోదాల్లో సేవలందించారని తెలిపారు. ప్రిన్సిపల్ పూజ ఎస్పీ ఆయనను పూలమాల, శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ భిక్ష పతి, రవీందర్, వేంకటేశ్వర రావు, సతీష్, కల్పన రెడ్డి, నవీన్, సుధాకర్, నరేష్, రమేష్, రవికిరణ్, పీఆర్‌వో రామాచారి తదితరులు పాల్గొన్నారు.



బల్దియ కమిషనర్ అశ్వినితానాజీవాకడేను కలిసిన కాంట్రాక్టర్స్

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడు కర్రు రమేష్, ప్రధాన కార్యదర్శి గొలుసుల సంపత్, కోశాధికారి పంచగిరి మాధవ శంకర్, కమిటీ సభ్యులు శనివారం బల్దియా కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కాంట్రాక్టర్స్ జనరల్ ఫండ్, పట్టణ ప్రగతి, సీఎంఏ పెండింగ్ బిల్లుల పాస్ ఆర్డర్స్ క్లియర్ చేయాలని కమిషనర్‌ను కోరగా డిసెంబర్ 15లోపు పెండింగ్ బిల్లుల పాస్ ఆర్డర్స్ క్లియర్ చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. పెండింగ్ బిల్లుల పాస్ ఆర్డర్స్ క్లియర్ చేస్తానని హామీ ఇచ్చిన కమిషనర్‌కు కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన కమిటీకి కమిషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి అప్పాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సంతోష్ నాయక్, గండికోట రాజు, తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష ఉద్యమ ఫలితమే.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ..

నాలుగు దశాబ్దాల కల

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

నాలుగు దశాబ్దాల వామపక్ష ఉద్యమ ఫలితంగా ఎట్టకేలకు కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పడానికి రంగం సిద్ధమైంది. తాజాగా కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఈమేరకు ఉత్తర్వులను దక్షిణ మధ్య రైల్వే శాఖ జనరల్ మేనేజర్‌కు పంపింది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లావాసుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది. 1980లో కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలనే డిమాండ్ ముందుకు వచ్చింది. ఈడిమాండ్ నేపథ్యంలో కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ 1984లో మంజూరై, నాడు పంజాబ్‌లో జరిగిన అల్లర్ల నేపథ్యంలో మంజూరైన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని పంజాబ్‌లోని కపుర్తలాకు తరలించారు. నాటి నుండి జిల్లాలో పెద్ద ఎత్తున రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం ఉద్యమం ప్రారంభమైంది. తొలుత ఈఉద్యమం వామపక్షాలు ప్రారంభించాయి. సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీలు ప్రారంభించిన ఉద్యమంలో అన్ని విపక్షాలను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేశాయి. నాటి సీపీఐ జిల్లా కార్యదర్శి మడత కాళిదాస్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కె.వెంకటయ్యల నాయకత్వంలో కలిసొచ్చే రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను కలుపుకుని ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లారు. వరంగల్ నగరంలో వామపక్షాలు పెద్ద ఎత్తున ఉద్యమించాయి. ఈదీర్ఘకాల నినాదం అమలుకు నోచుకోకపోవడంతో కాజీపేట రైల్వే యూనియన్లు సైతం జేఏసీగా ఏర్పడి రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. అనేక ఉద్యమాలు, ప్రజా పోరాటాలు పాలక పార్టీలపై తీవ్ర ఒత్తిడిని పెంచింది. పలు సందర్భాల్లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాజీపేటకు వచ్చినట్టే వచ్చి ఇతర



ప్రాంతాలకు తరలిపోవడంతో వరంగల్‌వాసులు తీవ్ర ఆందోళన, అసంతృప్తిని వ్యక్తం చేశారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం, అనంతరం యూపీఏ ప్రభుత్వం, బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వాలు హామిలిచ్చి పలు సందర్భాల్లో ఇచ్చినట్టే ఇచ్చి ఇతర రాష్ట్రాలకు తరలించారు.

గత దశాబ్దకాలంగా..

యూపీఏ ప్రభుత్వ హయాంలో రైల్వే మంత్రిగా మమతా బెనర్జీ కాజీపేటకు రైల్వే వ్యాగన్ పరిశ్రమను మంజూరు చేసి, నిధులను కేటాయించి అనంతరం నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. దీంతో వరంగల్ జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. విపక్షాలన్ని కలిసి జరిగిన అన్యాయంపై గొంతెత్తాయి. యూపీఏ ప్రభుత్వం హయాంలో రైల్వే పరిశ్రమలు ఎన్నో మంజూరైనా ఒక్కటి కూడా కాజీపేటకు మంజూరు కాలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విభజన చట్టంలో తెలంగాణలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈహామీ విషయంలో పార్లమెంటులో, బయట ఎన్డీఏ ప్రభుత్వాన్ని నిలదీసినా ప్రయోజనం లేకుండాపోయింది. పలుమార్లు ఉద్యమాలు చేసినా ఎన్డీఏ ప్రభుత్వం పట్టించుకోలేదు. విభజన చట్టం అమలుపై చట్టసభల్లో, క్షేత్రస్థాయిలో నిరసనలు తరుచూ బహిర్గతమవుతుండడంతో ఎట్టకేలకు పీరియాడిక్ ఓవర్‌హాలింగ్ షెడ్ (పిఓహెచ్)ను మంజూరు చేశారు. నిరసనలు మిన్నంటడంతో పీవోహెచ్ షెడ్‌ను వ్యాగన్ పరిశ్రమగా ప్రకటించారు. చివరకు దాన్ని రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా నామకరణం చేసి జూలై 8, 2023న ప్రధాని మోదీ కాజీపేటలో ఈయూనిట్‌కు శంకుస్థాపన చేశారు. ఇందుకు రూ.500 కోట్లను మంజూరు చేశారు. అనంతరం ఆగస్టులో పార్లమెంటులో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీను ఏర్పాటు చేసే విషయం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రస్తావించారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, ప్రధాని మోదీని కలిసి విభజన చట్టం అమలులో భాగంగా కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని పలుమార్లు కోరారు. ఎట్టకేలకు తాజాగా కాజీపేటలోని రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్‌ను రైల్వే కోచ్ ఫ్యాక్టరీగా చేయడానికి నిర్ణయం తీసుకున్నట్టు రైల్వే మంత్రిత్వ శాఖ దక్షిణ మధ్య రైల్వే జీఎంకు తెలిపారు. దీంతో నాటి వామపక్ష ఉద్యమం నుండి రైల్వే యూనియన్ల జాక్ పోరాటం వరకు చేసిన ఉద్యమం ఫలించినట్లయింది.

బీజేపీ మతతత్వ విధానాలపై విస్తృత పోరాటాలు..

హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం

బీఆర్ఎస్‌కు మాట్లాడే అర్హత లేదు

సమస్యలు ఉన్న చోటే కమ్యూనిస్టు ఉంటాడు

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

పార్టీ వరంగల్ జిల్లా 20వ మహాసభ

నవతెలంగాణ-నర్సంపేట

బీజేపీ మతతత్వ విధానాలపై విస్తృత పోరాటాలు చేపట్టాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో సీతారాంఏచూరి నగర్‌లో సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా 20 మహాసభ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్య సమ్మయ్య, నలిగంటి రత్నమాల అధ్యక్షతన రెండో రోజు జరిగింది. ఈసందర్భంగా నాగయ్య మాట్లాడుతూ దేశంలో మూడోసారి బీజేపీ గద్దెనెక్కాక ప్రమాదకరంగా మారిందన్నారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో బీజేపీని ఒక రకంగా దేశ ప్రజలు తిరస్కరించారని, మిత్ర పక్షాల మద్దతుతో ప్రభుత్వం చేపట్టి తన పాత విధానాలనే కొనసాగిస్తోందని తెలిపారు. దేశ సంపద అంతా ఒక్క శాతం ఉన్న సంపన్నుల వద్ద కేంద్రీకరించబడిందన్నారు. 11 యేండ్ల బీజేపీ పాలనలో అదాని, అంబాని ఆస్తులు లక్షల కోట్లకు పెరిగాయని వివరించారు. సామాన్యులు మరింత పేదరికంలోకి నెట్టబడ్డారన్నారు. ఇటీవల ఆదానీ లంచావతారం బయటపడినా ప్రధాని మోడీ స్పందించలేదని విమర్శించారు. వీటన్నింటి నుంచి ప్రజలను పక్కదోవ పట్టించేందుకు మత ప్రాతిపదిక







విధానాలతో ముందుకెళ్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరిట అధికారంలోకి వచ్చి అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఇటీవల సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి హామీలతో పాటు పేదలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని, కార్మికుల చట్టాలను అమలు చేయాలని కోరామని గుర్తు చేశారు. ఇందుకు సీఎం ప్రభుత్వ ఖజానాలో పైసలు లేవంటూ దాటవేత ధోరణిగా సమాధానం చెప్పారన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే గుర్తు చేశామని, రాష్ట్రంలో లక్ష మంది పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని ఉంటున్నారని, వారందరికి పైసా ఖర్చు లేకుండా పట్టాలు ఇవ్వాలని కోరామని చెప్పారు. ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాల్లోనూ అమలు చేసి కూలీలకు పనిదినాలు కల్పించాలని చెప్పామని, ఈ రెండింటికీ రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి పైసా ఖర్చు కాదని వివరించామన్నారు. అతి విలువైన ప్రభుత్వ భూముల్లో పేదలకు పట్టాలు ఎలా ఇస్తామంటూ సీఎం దాటవేత ధోరణితో మాట్లాడారన్నారు. విలువైన భూములను పేదలకు ఇస్తే తప్పేమిటని, పైసా ఖర్చు లేకుండా ఒక్క సంతకంతో లక్ష మంది పేదలకు పట్టాలు ఇవ్వొచ్చని అయినా సీఎంకు పేదల పట్ల మనసు రాకపోవడం అన్యాయమన్నారు. ఇచ్చిన హామీల పట్ల ముఖ్యమంత్రికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదనడానికి ఇదే నిదర్శమన్నారు. రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల వివిధ రకాల ప్రభుత్వ భూములు ఉన్నాయని, వాటిని పేదలకు పంచిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రోజుల్లో భూ సమస్యపై, ఇండ్ల స్థలాల పట్టాల సాధనకై సీపీఐ(ఎం) విస్తృత పోరాటాలు చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వం భూములను తీసుకోవడంపై ఇటీవల కేటీఆర్ నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పాలనలో మల్లన్న సాగర్‌లో రైతులను భయభ్రాంతులకు గురిచేసి జైల్లో పెట్టిన విషయం మరిచారా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై పోరాడి పాలకులను నిలదీసే అర్హత ఒక్క ఎర్రజెండాకు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న రాజకీయ పరిణామాలను వివరించారు. సామ్రాజ్యావాదుల పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని, కష్టాల్లో ఉన్న ప్రజల పక్షాన నిలిచిన ఎర్రజెండాకు, సోషలిస్టులకు అక్కడి జనం పట్టం కడుతున్నారని తెలిపారు. నేపాల్, శ్రీలంక వంటి దేశాల్లో కమ్యూనిస్టులకు పట్టం గట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సరైన పరిష్కారం చూపించడం లేదని, అందుకే జనంలో అసంతృప్తి వ్యక్తమవుతోందన్నారు. భారత దేశంలోనూ ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజలను విభజించి, మతతత్వ విధానాలతో చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్, అస్సాం, యుపీలో జరిగిన అమానుష సంఘటనలు ఇందుకు రుజువు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి అడ్డదారులు వెతుకుతోందన్నారు. బీజేపీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తితో బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈమహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, నాయకులు ఈసెంపెల్లి బాబు, భూక్య సమ్మయ్య, నలగంటి రత్నమాల, సింగారపు బాబు, కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం వరంగల్ కలెక్టరేట్‌లో జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్, జిల్లా ఇన్‌ఛార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి లతో కలిసి కలెక్టర్ అధికారులతో డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవాలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ ఘనంగా నిర్వహించాలన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన తేదీల్లో ప్రణాళికా బద్ధంగా వారి శాఖల ద్వారా కార్యక్రమా లను నిర్వహించి రోజువారీ నివేదికల డాక్యుమెం టరి సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలను, జంక్షన్లను విద్యుదీ కరించాలన్నారు.



ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డిసెంబర్ 1న తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సరంలో సాధించిన లక్ష్యాలపై విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక, ఉన్నత, ఇంట ర్మీడియట్, డిగ్రీ స్థాయిల్లో వకృత్వ, వ్యాసరచన పోటీలు, క్రీడల శాఖ ద్వారా 2కె రన్ నిర్వహిం చాలన్నారు. డిసెంబర్ 2న ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, డిసెంబర్ 3న జిల్లాలోని జిడబ్ల్యూ ఎంసీ, నర్సంపేట, వర్ధన్నపేట, మునిసి పాలిటీ లలో అర్బన్ డే ఘనంగా నిర్వ హిస్తూ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం, ఆరోగ్య శిబిరాలు, గార్బేజ్ వల్నేరబుల్ పాయింట్స్ వద్ద రంగోలి, కార్మికులకు పిపిఈ కిట్లు అందజేయాలని, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 4న అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం, పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ వాక్ నిర్వహించాలన్నారు. డిసెంబర్ 5న ఇందిరా మహిళ శక్తి కాంటీన్‌లను ప్రారంభించాలని, మహిళా సంఘాలలో చర్చ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 6న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం, 244 సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఉంటుందన్నారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాద్‌లో ఘనంగా వేడుకలు జరుగుతాయన్నారు. ఈసమావేశంలో డీఈఓ జ్ఞానేశ్వర్, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డీపీఓ కల్పన, డీవైఎస్ఓ సత్యవాణి, అదనపు కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారంలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-ఖానాపురం



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా మార్చుకొని రైతు కష్టాన్ని మదిలో ఉంచుకొని తెలంగాణలో రైతులను రాజులు చేయడమే ముఖ్య లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని శనివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా రైతు పండుగ ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారాన్ని మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్ స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేశారు. కాగా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులతో పాటు పలు రైతులు పాల్గొని ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ప్రత్యక్ష ప్రసారంలో సీఎంతోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఏకపక్షంలో రెండు లక్షల లోపు రైతు రుణాలను మాఫీ చేశామని గుర్తు చేశారు. మ్యానిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ రైతు పక్షాన నిలబడి రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. సన్నధాన్యానికి రూ.500బోనస్‌ను రైతులకు అందిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజల సమస్యలు తీర్చేందుకు ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఎస్సై సీహెచ్.రఘుపతి, హార్టికల్చర్ ఆయిల్ పామ్ ఫీల్డ్ కన్సల్టెంట్ కార్తీక్, అభ్యుదయ రైతులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, వెంకట ప్రసాద్, ముఖేష్, విజయాకర్ రావు లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

డాటా ఎంట్రీ లో తప్పులు లేకుండా పూర్తి చేయాలి

జెడ్పీ సీఈవో గూడూరు రాంరెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి

డాటా ఎంట్రీ లో ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని జెడ్పీ సీఈవో రాంరెడ్డి సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం జరుగుతున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ కులగణన డాటా ఎంట్రీని తనిఖీ చేశారు. డాటా ఎంట్రీ జరుగుతున్న తీరును పరిశీలించి ఆపరేటర్లకు తగు సూచనలు జారీ చేసి, ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా సకాలంలో డాటా ఎంట్రీని పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. ప్రతి ఒక్క ఆపరేటర్ రోజుకు ఖచ్చితంగా 50 నుండి 60 ఫామ్‌లు డాటా ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఉదయం, సాయంత్రం రెండు షిఫ్ట్‌లలో డాటా ఎంట్రీ చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రణాళికా అధికారి గోవిందరాజన్, ఎంపీడీవో మాలోతు శంకర్‌నాయక్, ఎంపీవో పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



తాగిన మైకంలో వ్యక్తి పై దాడి.. మృతి..

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ పరిధి లోని పెద్ద తండా కు చెందిన వెంకన్న అనే వ్యక్తి తాగిన మైకంలో అన్నారం షరీఫ్ లోని ఓ హోటల్‌లో పనిచేసే గోరు గాటి చేరాలు(50) అనే వ్యక్తిని శనివారం తెల్లవారుజామున ఆటోలో తీసుకెళ్లి బట్టలు లేకుండా చేసి విపరీతంగా కొట్టి స్థానిక కెనరా బ్యాంక్ ఆపోజిట్ లైన్ లో పడవేశాడు. దీంతో చేరాలు తలకు, వంటిపై తీవ్ర గాయాలయ్యాయి. ఉదయాన్నే అటుగా వెళ్లే అయ్యప్ప స్వాములు గమనించి చేరాలను హాస్పిటల్ కు తరలించే క్రమంలో మృతి చెందాడు.

పాఠశాలల బంద్ విజయవంతం

వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలకు నిరసనగా ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు సంపూర్ణంగా బంద్ పాటించినట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ఈసందర్భంగా శంభునిపేట లోని ప్రభుత్వ పాఠశాల తరగతులను విద్యార్థి సంఘం నాయకులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌బీ జిల్లా కన్వీనర్ రోహిత్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అర్జున్, మిత్రన్ సుల్తానా, ఎస్ఎఫ్ఐ నాయకుడు రంజిత్ నాయక్ మాట్లాడుతూ సంవత్సర కాలంగా రాష్ట్రవ్యాప్తంగా 38 సార్లు ఫుడ్ పాయిజన్ జరిగినా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటివరకు ఆరుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, 8 మంది అనారోగ్య బారిన పడినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నాసిరకం సరుకులను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, మధ్యాహ్న భోజనానికి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రేవంత్, మధు, సతీష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం

నవతెలంగాణ-పర్వతగిరి



రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ అన్నారు. రైతు విజయోత్సవాలలో భాగంగా నేడు(ఆదివారం) ఏనుగలు గ్రామంలోని రైతు వేదిక క్లస్టర్ లో రూ.500 బోనస్ ద్వారా లబ్ధి పొందిన రైతులతో ముఖాముఖి ఆమె మాట్లాడారు. గతంలో ఏప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తుందన్నారు. రూ.రెండు లక్షల పైన ఉన్న రైతులకు రెండోసారి కూడా రుణమాఫీ చేసిందని చెప్పారు. ఈకార్యక్రమంలో చింతనెక్కొండ, ఏనుగలు గ్రామ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, కుమారస్వామి, గురువారావు రాములు, తొర్రి కుమార్ యాదవ్, దోని సంపత్, రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయంలో రైతుపై దాడి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



తాసిల్దార్ కార్యాలయంలో రైతుపై దాడి చేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. తాసిల్దార్ జగత్ సింగ్ కథనం మేరకు, మండల తాహసిల్దార్ కార్యాలయంలో దండేపల్లి గ్రామానికి చెందిన మారుపాక ఆనందం అనే వ్యక్తి పట్టదారు, మారుపాక రాధకు సేల్‌రిజిస్ట్రేషన్ చేయడానికిఎమ్మార్వో కార్యాలయంలోకి పిలవగానే, లోపటికి వెళ్ళినటు వంటి వీరిని ఉప్పలమ్మ అనేమహిళ ఒక ఇద్దరు వ్యక్తులతో, వచ్చి వారిపై డోరు కర్టెన్‌కు ఉన్న పైపుతో దాడి చేయడంతో వారికి తీవ్ర రక్తస్రావమై గాయాలపాలయ్యాయి. అది చూసిన తహసిల్దార్ వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌కి సమాచారం ఇవ్వడంతో, హుటాహుటిన పోలీసులు వచ్చి వారిని 108 వాహనం ద్వారా, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

సిఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హనుమకొండ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి దాసరి మురళీధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రంలోని అల్ప సంఖ్యాక వర్గాల వారు విదేశాలలో పైచదువుల నిమిత్తము సిఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకము ద్వారా పోస్టుగ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్, డాక్టోరియల్ స్టడీస్ కొరకు అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ,జపాన్,న్యూజిలాండ్ సింగపూర్ దేశాలలో చదువుటకు అర్హతగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 2024 ఆగస్టు 1 నుండి 2024 డిసెంబర్ 31వ కాలంలో (ఫాల్ సీజన్) అడ్మిషన్‌తీసుకున్న అర్హత కలిగిన అభ్యర్థులు www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తు, జత పత్రాలు హనుమకొండ జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు.

విద్యార్థుల తల్లితండ్రుల వార్షిక ఆదాయం రూ.5లక్షల లోపు ఉండవలెను. ఈ పథకం కింద ఎంపిక చేయబడిన ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కింద రూ.20 లక్షలు రెండు విడతల్లో చెల్లించబడుతుందని ఒక వైపు విమాన ప్రయాణ చార్జీలు రూ.60 వేలు మించకుండా చెల్లించబతాయన్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్ డిసెంబరు 31 సాయంత్రం 5 గంట ల్లోపు నమోదు చేసుకోవాలన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

నవతెలంగాణ-శాయంపేట



తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల బందును విజయవంతం చేసినట్లు ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోవడంతో ఇటీవల ఫుడ్‌పాయిజన్‌తో గురుకుల విద్యార్థి మరణించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. శైలజ కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విద్యాశాఖమంత్రిని వెంటనే నియమించాలని లేనియెడల రాబోయే రోజుల్లో విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విగ్నేష్, కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

- కాజీపేట ఏసీపీ పుప్పాల తిరుమల్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని కాజీపేట ఏసీపీ పుప్పాల తిరుమల్ అన్నారు. శనివారం సాయంత్రం సర్కిల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఆయనకు ఎస్సై గోదావరి రాజకుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది పుష్పగుచ్చమిచ్చి ఘనస్వాగతంపలికారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏసిపి తిరుమల్, సిఐ పులిరమేష్ మొక్కలనునాటారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ముల్కనూర్, వంగర, ఎల్కతుర్తి పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఉందన్నారు. ఇటీవల గంజాయిపై ఉక్కుపాదం మోపి గంజాయి విక్రయదారులను పట్టుకున్నందుకు, సీఐ పులి రమేష్, ఎస్సై గోదరి రాజ్ కుమార్‌లను అభినందిస్తున్నామన్నారు. ఎల్కతుర్తి పోలీసుల పనితీరు చాలా బాగుందని, ఇంకా ప్రజలతో మమేకమై సేవలను అందించాలని సూచించారు. ముఖ్యంగా యువత గంజాయికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. పోలీసులే కాకుండా, తల్లిదండ్రులు సైతం ఇంటిదగ్గర తమ పిల్లలు ఏం చేస్తున్నారో ప్రతిరోజు గమనించాల్సిన బాధ్యతవారిపై ఉందన్నారు.

అనంతరం పోలీస్ రికార్డులను తనిఖీ చేసి సం తృప్తి వ్యక్తం చేశారు. పోలీసులతో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏమన్నా ఇబ్బంది ఉంటే తనకునేరుగా కలిసి చెప్పుకో వాలని సూచించారు. ఎల్కతుర్తి పోలీస్‌స్టేషన్ శిథిలావస్థలో ఉన్నందున, ఉన్నతాధికారులకు నూతన సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ కార్యాలయం నిర్మించుట కొరకు ప్రతిపాదనలు పంపుతామని పేర్కొన్నారు.

జవహర్‌కాలనీ కమిటీ హాల్‌కు నిధుల మంజూరు



నవతెలంగాణ-నయీంనగర్

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 56వ డివిజన్ జవహర్‌కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బైరి సోమయ్య అధ్యక్షతన వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్.నాగరాజును కలిసి జవహర్‌కాలనీ కమిటీ హాల్ పూర్తి చేయడానికి అవసరమైన నిధులను మంజూరు చేయవలిసినదిగా జవహర్ కాలనీ అభివద్ధి కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో 56 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకా హరిబాబు, కాలనీవాసులు పాల్గొన్నారు.

నాటుసారా కేంద్రాలపై ఎక్సైజ్ దాడులు

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని నేరేడుపల్లిలో గుడుంబా స్థావరాలపై శనివారం ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించగా 40 లీటర్ల నాటుసారా లభ్యం కాగా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. నాటుసారా విక్రయిస్తున్న కడెం రాజమ్మ, ఒంటేరు కొమరమలమ్మ పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. మండలంలోని గట్లకానిపర్తికి ఆటోలో గుడుంబా రవాణా చేస్తున్నారన్న పక్క సమాచారం మేరకు తనిఖీలు చేయగా 20 లీటర్ల నాటుసారాను ఆటోను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి దుస్సా నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఈ దాడుల్లో ఎక్సైజ్ఎస్సైలు జ్యోతి, సులో చన,హెచ్‌సీ లక్ష్మణాచారి, విజయ్‌కుమార్, అఖిల్‌కుమార్ పాల్గొన్నారు.

వరంగల్ క్లబ్‌లో ఆల్ ఇండియా టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-నయీంనగర్



హనుమకొండ సుబేదారి లోని వరంగల్ క్లబ్ నందు సీనియర్ టెన్నిస్ క్రీడాకారుడు కి.శే..శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకార్థం 2లక్షల 50వేల రూపాయల బహుమతితో వరంగల్ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్ నేషనల్ లెవెల్‌మెన్స్ ఓపెన్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. అనంతరం వరంగల్ క్లబ్ టెన్నిస్ ఆర్గనైజేషన్‌వారితో కలసి టెన్నిస్ ఓపెన్ టోర్నమెంట్ కు టాస్ వేసి ప్రారంభించారు. అలాగే ఆల్ ఇండియా నుంచి విచ్చేసిన మెంటర్స్, క్రీడాకారులు ఉమ్మడి వరంగల్ జిల్లా విశిష్టతను కాకతీయుల నాటి కళ ఖండాలను వీక్షించి కాకతీయ చరిత్రను ఇక్కడ ఉన్న ప్రాచీనమైన దేవాలయాలను దర్శించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు ఎల్లా మురుగు, రాజేశ్వరరావు, సెక్రెటరీ మోహన్ రెడ్డి, క్యాషియర్ ప్రవీణ్, జాయింట్ సెక్రెటరీ కన్నారెడ్డి ఈసీ మెంబర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ భూములపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

యూనివర్సిటీ భూముల విషయంలో నిష్పక్షపాతంగా విచారణజరపాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు.శనివారం కాకతీయ విశ్వవిద్యాలయంలో వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిర్ మల్లారెడ్డి పాలక వర్గం ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి,మౌళిక సదుపాయాల కల్పన, విద్యార్థుల సుదీర్ఘ, సమకాలిక సమస్యల పరిష్కారంపై పరిపాలన భవన మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి , కేఆర్. నాగరాజు పాల్గొన్నారు. అనంతరం యూనివ ర్సిటీ గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మేము గెలిచిన తరువాత ఏమ్మెల్యేలు అందరం కలసికట్టుగా జిల్లాలో ప్రధానంగా ఉన్న గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్, ఎంజీఎం దవాఖాన, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రక్షాళనపై దృష్టిసారించామని అందులో భాగంగా యూనివర్సిటీలో సమీక్ష సమావేశం నిర్వహించామన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంపై ప్రత్యేక దృష్టిసారించి అభివృద్ధి చేయాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. డిసెంబర్ 23న మళ్లీ సమీక్ష సమావేశం ఉంటుందని ఆరోజు అన్నిరకాల అంశాలపై పూర్తి నివేదికలతో సమావేశం చేసి భవిష్యత్ కార్యాచరణపై చర్చించడం జరుగుతుందన్నారు.

యూనివర్సిటీ భూముల విషయంలో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని, చుట్టూ ప్రహరీ నిర్మాణంపై జరగాల్సిన పనులగురించి చర్చించి సమూలంగా ప్రక్షాళనచేసి నూతన అధ్యయనానికి శ్రీకారం చుట్టేలా కొన్నికీలక తీర్మానాలు చేయడం జరిగింది. మహిళల డైనింగ్ హాల్, నూతన భవనాల నిర్మాణాలు తదితర అంశాలపై చర్చించడం అందరం కలిసి కట్టుగా వెళ్లి ముఖ్యమంత్రి దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కాకతీయ విశ్వవిద్యాలయానికి నిధులు మంజూరు చేయించుకుంటాం. ఎందరో మహనీయులకు మేధోశక్తిని అందించిన విద్యా దేవాలయం కాకతీయ విశ్వవిద్యాలయం అని అన్నారు. తెలంగాణ ఉద్యమాల్లో కేసీఆర్ పాత్రశూన్యమని రాష్ట్రంలో మలిదశ తెలంగాణ ఉద్యమం తొలుత చేపట్టింది. కాకతీయవిశ్వ విద్యాలయం నుంచే గతపాలకుల తమ రాజకీయ స్వలాభాల మనుగడకోసం ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యంచేసి మల్లారెడ్డి, పల్లా రాజేశ్వరరెడ్డి చేతుల్లో పెట్టారు. నాటి ఉద్యమంలో నీ వెంట నడిచిన కేయూ విద్యార్థులు నేడు ఒక్కరైనా ఉన్నారా ? అని ప్రశ్నించారు. మీ పదేళ్ల కాలంలో ప్రజా ప్రతినిధులు కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి కోసం సమీక్ష నిర్వహించారా? అని ప్రశ్నించారు. కాకతీయ విశ్వవిద్యాలయ అధికారులతో, అధ్యాపకులతో కనీస అవసరాలు మౌళికవసతులపై కూలంకషంగా చర్చించారు. మరి ముఖ్యంగా విద్యార్థుల సమస్యలపై చర్చలు జరిగాయి. ఎంతో చరిత్ర,వనరులు కలిగిన కాకతీయ యూనివర్సిటీని అభివృద్ధిచేసే బాధ్యత మేము తీసుకున్నామని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అనితారెడ్డి, చిర్ర రాజు, సురేష్ లాల్, రమ, పుల్లూరు సుధాకర్,సుదర్శన్ వీరమల్ల రంజిత్ రెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థల ప్రిన్సిపాల్స్, డీన్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలు పరిశుభ్రంగా ఉండాలి

- రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ విశ్వేశ్వరరావు

నవతెలంగాణ-సుబేదారి



వసతి గృహాలు పరిశుభ్రంగా ఉండాలని, పిల్లలకు శుభ్ర మైన పదార్థాల అందించాలని, నిల్వఉండే పరిస్థితులను, తాగునీరు, వంట చేసేటపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర విద్యా కమిషన్‌మెంబర్ విశ్వేశ్వరరావు అధికారులకు సూచించారు. శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ విశ్వేశ్వరరావు హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ వసతి గహాలలోని పరిస్థితులను అధ్యయనం చేయుటకు వచ్చారు. అధ్యయనంలో భాగంగా కలెక్టరేట్‌లో హను మకొండ జిల్లాకలెక్టర్ ప్రావీణ్య, జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను అధికారులను వసతి గృహాలలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా మెరుగ్గా ఉండటానికి ఏ చర్యలు తీసుకోవాలని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంట మొత్తం చాలా వసతి గృహాలలో కట్టెల పొయ్యి మీదనే చేస్తున్నట్లు, ప్రత్యేకమైన వంటగదిని ఏర్పాటు చేయాలని, వంట గ్యాస్‌సౌకర్యాన్ని కల్పించాలని అధికారులు సూచించారు. కలెక్టర్ వసతిగహాలలోని పరిస్థితులను విద్యా కమిషన్ మెంబర్‌కు సవివరంగా వివరించారు. హాస్టల్స్ లోని ఫుడ్ కమిటీలలో విద్యార్థులను కూడా మెంబర్గా నియమించి నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రామిరెడ్డి, డీడబ్ల్యూఓ జయంతి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మురళీధర్‌రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీలత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రేమ కళ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించకుంటే విద్యార్థులతో ధర్నా

- మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర
- 'నవతెలంగాణ' కథనానికి స్పందన



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని పెద్దకోడపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని శనివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించి పరిశీలించారు. 'ప్రభుత్వ బడిలో అధ్వానంగా మధ్యాహ్న భోజనం, నీళ్ల కూరలు బ్లీచింగ్ వాసనతో అన్నం, ఇంటి నుండి టిఫిన్ బాక్సులు తెచ్చుకుంటున్న విద్యార్థులు, ఫుడ్ సేఫ్టీ కమిటీతో పర్యవేక్షణ చేపడతాం' అనేకథనాన్ని 'నవతెలంగాణ'లో ప్రచురితమైన విషయం విదితమే. ఈ కథనానికి స్పందించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర సందర్శించి నిర్వాహకులు చేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. చట్నీ, రసం మరీ తక్కువగా ఉండడంతో విద్యార్థులందరికీ సరిపోతుందా అని ప్రశ్నించారు. 80 పైగా విద్యార్థులు ఉండగా కేవలం 20మందికి మాత్రమే సరిపోతాయని, విద్యార్థులకు సరిపడా తయారు చేయాలన్నారు. అనంతరం పదవతరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. భోజనం సరిగా పెడుతున్నారా, చదువు బాగా చెబుతున్నారా అని మాజీ ఎమ్మెల్యే ప్రశ్నించడంతో విద్యార్థులు అన్నం బాగుండడం లేదని, నీళ్ల కూరలు వండుతున్నారని అందుకే ఇంటి నుండి టిఫిన్ బాక్సులు తీసుకువస్తున్నామని విద్యార్థులు తెలిపారు. ఇప్పటికైనా నిర్వాహకులు పద్ధతి మార్చుకొని మంచి భోజనం అందించాలని, లేనియెడల విద్యార్థులతో కలిసి పాఠశాల ముందు బైఠాయించాల్సిన పరిస్థితి నెలకొంటుందని హెచ్ఎం సారయ్యకు వివరించారు. ఏ సమస్య ఉన్న తనసెల్‌కు ఫోన్ చేసి తెలియపర చాలని, విద్యార్థులకు తన సెల్‌ఫోన్ నెంబరు చెప్పారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి, నాయకులు మారపల్లి నందం, కర్రఆదిరెడ్డి, మోహన్, కరణ్ బాబు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎండీఎం పథకానికి నిధులు పెంచాలి : డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-ఆత్మకూరు

మధ్యాహ్న భోజనం పథకానికి ప్రభుత్వం నిధులు పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మండల తహసిల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి మండల తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలుపెరుగుతున్న మధ్యాహ్న భోజనం పథకానికి మాత్రం నిధులు పెంచకపోవడంవల్ల విద్యార్థులు నాణ్యమైన భోజనం అందడం లేదని, ఒక్క విద్యార్థికి రోజుకు రూ.8 నుంచి రూ.10లు ఇస్తే ఏ రకమైన పౌష్టికాహారం తింటారని, ప్రభుత్వం అందించే పైసలతో కనీసం బయట టి కూడారావడం లేదని, కానీ అవే డబ్బులతో భోజనం అందించాలని చెప్పడం విద్యార్థులను ఆకలితో ఇబ్బందులకు గురి చేయడమే అన్నారు. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఫుడ్‌పాయిజన్ ఘటనలు, విద్యార్థుల మరణాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు, హాస్టళ్లలో వరుస ఘటనలు జరుగుతున్నా అధికారులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.

మధ్యాహ్న భోజనానికి ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న నిధులు సరిపోవడం లేదని, నిధులు పెంచాలని కోరారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలో ప్రధానంగా జీసీసీ ద్వారా నాసిరకం సరుకులు సరఫరా చేస్తున్నారని తెలిపారు, జీసీసీపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సరుకుల సరఫరాలో నిర్లక్ష్యం చేస్తున్న జీసీసీ మేనేజర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివై ఎఫ్ఐ నాయకులు ఎం.అఖిలేష్, బి.చరణ్, డి.నాగచరణ్, పి.అజయ్, బి.శివమ ణి, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి



దామెర : ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఫుడ్ పాయిజన్ పై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఓ చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఆహారం అందక విద్యార్థులు బాధపడుతున్నారని ఫుడ్ పాయిజన్ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వెంటనే ప్రభుత్వము స్పందించి నాణ్యమైన ఆహారాన్ని అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో అనేకసార్లు పాఠశాలలలో మధ్యాహ్న భోజన సమస్య లు వస్తున్న కూడా ప్రభుత్వము పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు రాజకుమార్,నక్క దీక్షిత్,ఎస్ సాయికృష్ణ, డి.వరుణ్, శివకుమార్, రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను విస్మరిస్తున్న ప్రభుత్వం

- వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల గురుకులాలు సంక్షేమ హాస్టల్లు కేజీబీవీల సమస్యలను పరిష్కరించాలనిడిమాండ్ చేస్తూ శనివారం ప్రభుత్వ పాఠశాల బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. బంద్‌లో భాగంగా హనుమకొండ జిల్లా కమిటీలా ఆధ్వర్యంలో విజయవంతం అయినట్లు విద్యార్థి సంఘాల ఐక్య కార్యా చరణ కమిటీ తెలిపింది. ఉదయం మర్కాజి స్కూలు, గర్ల్స్ హైస్కూలు మొత్తం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలను మూసిచేయించడం జరిగింది. అనంతరం యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వంశీకృష్ణ, రాచకొండ రంజిత్, యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్‌నాయక్, ఏఐఎస్‌బీ జిల్లా నాయకులు మోహన్ నాయక్‌లు మాట్లాడుతూ నేడు బంద్ విజయమైందని ఈ బంద్‌లో స్వచ్ఛం దంగా పాల్గొన్న విద్యార్థి లోకానికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యావిధానంపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు సంవత్సర కాలంగా అనేకసార్లు ఫుడ్‌పాయిజన్ జరిగినా ఈ ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటు అన్నారు.

గురుకులాలకు హాస్టళ్లకు కాంట్రాక్టర్లు నాస్తిరకం సరుకులను పంపిణీ చేయడం వల్ల విద్యార్థులు ఆరోగ్యల పాలో అవుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొన్నిచోట్లలో నిర్లక్ష్యంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజనానికి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్నభోజనాన్ని మేస్చార్జ్ పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమం పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి డి ఎస్ యునాయకులు రమేష్, ప్రవీణ్, ఏఐఎస్‌బీ జిల్లా నాయకులు మహేష్ యుఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్ కష్ణమూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- ఎంపీడీవో గుండె బాబు

నవతెలంగాణ-కమలాపూర్



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో గుండె బాబు అన్నారు. శనివారంలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజనానికి సిద్ధం చేసిన భోజనఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారము అందించాలని కోరారు. అనంతరం బాలికల వసతి గహాన్ని పరిశీలించి హాస్టల్ కు సంబంధించిన విద్యార్థులకు మెనో ప్రకారం భోజనాన్ని అందజేస్తున్నారా లేదా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా మెనూ ప్రకారం పరిశుభ్రమైన భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులు నివసించే గదులు , పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత , బాలికల హాస్టల్ ఇన్చార్జ్ కేజీబీవీ ప్రిన్సిపల్ అర్చన, కేర్ టేకర్ సుమలత , ఏఎన్ఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బీజేపీ : సీపీఐ (ఎం)

నవతెలంగాణ-ఐనవోలు



దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తోందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య అన్నారు. శనివారం సీపీఐ(ఎం) మహాసభ, బహిరంగ సభ కర పత్రంను వెంకటపురంలో విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటోందని, హిందూ దేశంగా మార్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తోందని లింగయ్య అన్నారు. బీజేపీ ప్రమాదాన్ని ప్రజలు పసి గట్టాల్సిన అవసరముందని చెప్పారు. దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని అమలు చేస్తోందని తెలిపారు. రాజ్యాంగ మౌలికసూత్రాలకు తూట్లు పొడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశసంపదను అదానీ, కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతోందని విమర్శించారు. అంబేద్కర్‌ను ఒకపక్క పొగుడుతూనే మరోవైపు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒకలా ఇతర రాష్ట్రాల్లో మరోలా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఫార్మాసిటీ కోసం రైతుల భూములు లాక్కుంటూ కేసులు నమోదు చేస్తోందని అన్నారు.

మండలంలో స్థానిక సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొంకాలనారాయణరెడ్డి, గ్రామకార్యదర్శులు దీకొండ ఉప్పలయ్య, గబ్బెట రామ్‌కుమార్, మడగే నాగరాజు, బొమ్మకంటి యాకయ్య, రాయపురం కొమురయ్య, లెంకల నరసయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌ను సత్కరించిన క్రీడాకారులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా మొహమ్మద్ అజీజ్ ఖాన్ రెండవ సారి ఎన్నికైన సందర్భంగా శనివారం హసన్ పర్తి మండలం భీమారం గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారులు చైర్మన్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సారంగపాణి, బిన్నీ లక్ష్మణ్, కందుల సృజన్ కుమార్, చెట్లపెల్లి లింగమూర్తి, సంగాల విక్టరీ బాబు, గడ్డం రమేష్, ఆకులకుమార్, పల్లపు కిషన్, సంగాల రాజు, జక్కులరాజు, అటికం శ్రావణ్, పల్లపు రవికుమార్, చింతల నరేష్, బర్ల రేవంత్, కబడ్డి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు ఎకరానికి రూ.28లక్షలు

హర్షం వ్యక్తం చేసిన రైతులు

నవతెలంగాణ-చిట్యాల



గ్రీన్‌ఫీల్డ్ హైవేలో మండలంలోని నవాబ్‌పేట గ్రామ పరిధిలోని భూమి కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.28లక్షల చొప్పున ధర నిర్ణయి చింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు రైతులు రత్నాకర్‌రెడ్డి, చెక్క నరసయ్య పేర్కొన్నారు. సమావేశంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భూమిని కోల్పోతున్న రైతులకు ఆర్బిటేషన్ ద్వారా ఎకరానికి 28 లక్షలు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, చెక్క నర్సయ్య, అమరేందం రెడ్డి, వలబోజు నరేష్, సారంగం, ప్రవీణ్, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని మొట్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని మారుమూల ప్రాంతమైన రేగులగూడెం గ్రామానికి చెందిన 75 గుత్తికోయ కుటుంబాలకు శనివారం సికింద్రాబాద్ వివేకానందపురికి చెందిన పింగళి నాగరాజు లయన్స్ క్లబ్ సభ్యులు దుప్పట్లను రగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడారు. కార్యక్రమంలో మంగపేట ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి కనకారావు, ప్రధాన కార్యదర్శి ఆనంతుల రవిగుప్తా, కోశాధికారి సింగిరికొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొయ్యూరు అమరత్వానికి 25 ఏళ్లు!

అగ్రనేతల ఆశయ సాధనలో..

ప్రతి యేట పీఎల్‌జీఏ వారోత్సవాలు

అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం

నవతెలంగాణ-మల్హర్‌రావు

భారత విప్లవ ఉద్యమ చరిత్రలో కొయ్యూరు భారీ ఎకౌంటర్ మావోయిస్టు పార్టీకి తీరని నష్టం తెచ్చిపెట్టింది. శ్రీకాకుళ, నక్సల్ బరి రైతాంగ గేరిల్ల పోరాటంలో పదుల సంఖ్యలో జరిగిన నష్టాలను అధిగమించి, స్పెషల్ జోన్ కమిటీలను ఏర్పాటు చేసుకొని రెడ్ ఆర్మీ వైపు అడుగులు వేస్తున్న సమయంలో మావోయిస్టు పార్టీకి మూల స్తంభాలాంటి నల్ల



ఆదిరెడ్డి, సంతోష్ రెడ్డి శీలం నరేష్ లాంటి ముఖ్య నాయకులు ఒకే చోట చిట్టి ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు. డిసెంబర్ 2నవి ప్లవకార్లకు, విప్లవసానుభూతిపరుల గుండెల్లో విషాదం రోజుగా మిగిలిపోయింది. మావోయిస్టు పార్టీ అవసరాల కోసం బెంగళూరులో ఉన్న ఆ ముగ్గురిని హెలికాప్టర్లో తరలించి మంథని నియోజకవర్గంలో అప్పటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ప్రస్తుత జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం, మల్హర్ మండలాల మధ్యలో ఉన్న కొయ్యూరు ఆడవులో చంపినట్లు పలు సందర్భాల్లో మావోయిస్టు పార్టీ నాయకులతో పాటు ప్రజా సంఘాలు తెలిపాయి. ఆ ముగ్గురి ఆమరత్వానికి గుర్తుగా మావోయిస్టు పార్టీ ప్రతిఏటా పీపుల్స్ గేరిల్ల ఆర్మీ వారోత్సవాలను నిర్వహిస్తుంది. అమరవీరుల ఆశయాలను ప్రజల మధ్యకు తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఈ వేడుకలను డిసెంబర్ 2నుండి 9వరకు వరుసగా జరుపుతున్నారు. 2004 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ పిలుపుమేరకు శాంతి చర్చలు జరిగాయి.

మార్కెట్ విలువ ప్రకారం పరిహారం ఇవ్వాలి

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

గ్రీన్‌ఫీల్డ్ హైవే కింద కోల్పోతున్న రైతుల భూములకు ప్రభుత్వం నిజనిర్ధారణ కమిటీ వేసి మార్కెట్ విలువ ప్రకారం పరిహారం ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం బాధిత రైతులు కలెక్టర్ రాహుల్‌శర్మకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ హైవే కింద పోతున్న సారవంతమైన నల్ల రేగడి భూములని అట్టి భూముల మీద



ఆధారపడి వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్నామని భూములు కోల్పోతే ఆత్మహత్యలే శరణ్యమన్నారు. భూములు తీసుకుంటే ఎకరానికి కోటి రూపాయలు చొప్పున చెల్లించాలని లేదా టోల్ రుసుము కింద 75శాతం జీవన భతి నిరాదరణగా ఇవ్వాలని, కుటుంబంలో చదువుకున్న వారికి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రైతులు రాంరెడ్డి, వీరారావు,మొగిలి, సమ్మయ్య, కొమురయ్య,మోహన్ రెడ్డి, నరసింగరావు, అశోక్,లింగారవు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

సమగ్ర శిక్ష ఉద్యోగులు

జిల్లా విద్యాశాఖ అధికారికి సమ్మె నోటీసు

నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యాశాఖ-సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల రాజేందర్‌ను కలిసి సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం శాఖ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. విద్యాశాఖ సమగ్ర శిక్షాలో అంకిత



భావంతో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగులం, భావితరానికి బంగారు బాటలు వేసేది విద్యా అయినప్పటికి అదే శాఖలో పని చేస్తున్న మేము కనీస ఉద్యోగ భద్రత లేకుండా నిజ జీవితంలో అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటు న్నామన్నారు. విద్యాశాఖలోని సమగ్ర శిక్షా మన రాష్ట్రంలోని విద్యారంగ అభివద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. వెంటనే తమకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, లేకుంటే 15రోజుల పాటు వివిధ రూపాలలో నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు చాంద్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల వేణు, రాజయ్య, హేమలత, నరేష్,శ్రీనివాస్, మహేందర్, సరిత, శ్రీ వాణి, మల్లి కారున్ సుదర్శన్,రాజు , రమేష్, శివరసన్ తదితరులు పాల్గొన్నారు.

పంతకాని రాజుకు 'వరల్డ్ పిక్టోరియల్ ఫోటోగ్రఫీ డే' అవార్డు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ పంతకాని రాజు "ఆదివాసీ జీవన కళా సౌందర్యంపై తీసిన ఫోటోకు "పిక్టోరియల్" 'కళాత్మక' ఉత్తమ ఛాయాచిత్రకారుడి అవార్డు లభించింది. 132వ 'వరల్డ్ పిక్టోరియల్ ఫోటోగ్రఫీ డే' డిసెంబర్1 సందర్భంగా ఉభయ రాష్ట్రాలకు "ఆచార్య నాగార్జున యూనివర్సిటీ" ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటో



గ్రాఫిక్ కౌన్సిల్ ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియాసహకారంతో నిర్వహించిన ఫోటో కాంటెస్ట్‌లో ఈ అవార్డు లభించింది. శనివారం గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆవరణలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో రాజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ రామ్మోహన్‌రావు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ గంగాధరరావు, డిపార్ట్మెంట్ ఆఫ్ జర్నలిజం,మాస్ కమ్యూనికేషన్ బాధ్యులు డాక్టర్ మధుబాబు, కార్యక్రమ సమన్వయ కర్త తమ్మ శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా మెరిట్ సర్టిఫికెట్, మెడల్‌ను అందుకున్నారు. ప్రకతి, సహజమైన జీవన చిత్రాలు రేపటికి ఒక రూపంగా, కళాత్మకంగా భద్రపరిచే పిక్టోరియల్ ఫోటోగ్రఫీలో ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని పంతకాని రాజు అన్నారు.

రిటైర్డ్ ఉద్యోగి రవీందర్‌కు సన్మానం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి భూపాలపల్లి ఏరియా మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఇంచార్జిగా సేవలందించిన ఎస్ రవీందర్ శనివారం పదవి విరమణ పొందారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని జీఎం ఆఫీస్



కాన్ఫరెన్స్ హాల్‌లో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి సిబ్బందితో కలిసి రవీందర్‌ను సన్మానించారు. అనంతరం జీఎం వారి చేసిన సేవలను కొని యాడారు. కార్యక్రమంలో ఏజీఎం జోతి , వెంకటరమణ ఏజెంట్ కేటీకే- 1 గ్రూపు, ఏరియా ఇంజనీర్ రామకష్ణా రెడ్డి, డీజీఎం సివిల్ రవి కుమార్, ఎసిఎంఓ డాక్టర్ పద్మజ, ఓసి-3 ప్రాజెక్టు అధికారి బిక్షమయ్య, రాజేందర్ రెడ్డి రెస్క్యూ ఇంచార్జి, ఇతర అధికారులు, రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్య దేశానికే ఆదర్శం

వాజేడు, వెంకటాపురం మండలాల అభివద్ధికి కృషి

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

పలు రోడ్లు, భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు

నవతెలంగాణ-వెంకటాపురం

అంగన్‌వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమం దేశానికే ఆదర్శం (ప్లే స్కూల్) అని, మారుమూల ప్రాంతాల అభివద్ధియే ప్రభుత్వ ధ్యేయం అని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం భద్రాచలం నియోజకవర్గం పరిధిలోని వాజేడు, వెంకటాపురం మండలాల్లో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్‌తో కలిసి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పలు రోడ్లు, గ్రామపంచాయితీ భవనం, అంగన్వాడి కేంద్ర భవనాలు నిర్మాణ పనులను శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా వాజేడు, వెంకటా పురం మండలాల్లోని కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన సీమంతం, అక్షరాభ్యాసం కార్యక్రమాల్లో పాల్గొని



మాట్లాడారు. వాజేడు, వెంకటాపురం మండలాల్లో పది నెలల్లోనే రూ.15కోట్లతో నాగారం, ప్రాయపట్ల, మరో ఏడు కోట్లతో ఇంచర్లపల్లి, ముత్తారం రోడ్లను మంజూరు చేసుకున్నట్టు తెలిపారు. రానున్న కాలంలో మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి మరిన్ని రోడ్లు మంజూరు చేయించుకోనున్నట్టు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, 0-3సంవత్సరాల పిల్లలకు నాణ్యమైన పౌష్టి కాహారం అందించడం జరుగుతుందని,03-06 సంవత్సరాల వయస్సున్న పిల్లలకు పౌష్టి కాహారం, ఆటపాటలతో కూడిన విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్నీ విధాల మౌలిక వసతులతో అభివద్ధి చెందుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ద్వారా అందు తున్న ఉచిత విద్యను ప్రోత్సహించాల్సిన భాద్యత అందరిపైనా ఉందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలోఉన్న పిల్లలను సాధారణ స్థాయికి తీసుకు వచ్చేలా అంగన్వాడీ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్, జిల్లా సంక్షేమాధికారిణి శిరీష , ప్రత్యేక అధికారులు సర్దార్‌సింగ్, తహశీల్దార్లు వీరభద్రమ్, ఎంపీఓలు, సీడీపీఓ ధనలక్ష్మి, ప్రజాప్రతినిధులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

వాజేడు : మండలంలో శనివారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌లు పర్యటించారు. మండలానికి మూడు కోట్ల 22లక్షలు మంజూరు కాగా రూ.62లక్షల వ్యయంతో మండలంలో సీసీ రోడ్లు, అంగన్వాడీ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో ఎమ్మెల్యే చిన్నారులకు అన్నప్రాసన చేసి, నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, మండల ప్రత్యేక అధికారి డిసిఓ సర్దార్ సింగ్, తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపిడిఓ విజయ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

దళారుల వద్ద రైతులు మోసపోవద్దు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేశాలపల్లి, పెద్దకుంటపల్లి, కాశింపల్లి, జంగేడుతో పాటు భూపాలపల్లి మండలం గుడాడుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించాలని రైతులకు సూచించారు. ధాన్యం తూకం విషయంలో రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రైతులు 17శాతం తేమ ఉండే విధంగా చూడాలని, రైతులు పండించిన ప్రతి గింజను చివరి వరకు కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అప్పం కిషన్,పిప్పాల రాజేందర్, అంబాల శ్రీనివాస్, మహేందర్, క్యాతరాజు సాంబమూర్తి, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్ శిరూప, అనిల్, నాయకులు బీర్తి పద్విరాజ్, తోట రంజిత్, మహేందర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్‌పై ప్రభుత్వం స్పందించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

నవతెలంగాణ- ములుగు

గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్‌పై ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి డిమాండ్ చేశారు. ఫుడ్‌పాయిజన్‌పై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా టీఎల్ రవి మాట్లాడుతూ రాష్ట్రంలోని హాస్టల్లో ఫుడ్ పాయిజన్‌లు, ఆత్మహత్యలు సంచలనం రేపుతున్నా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సరిపడా నిధులు ఇవ్వడం లేదని, దానిద్వారా కాంట్రాక్టర్లు నాసిరకమైన సరుకులను పాఠశాలలకు అందిస్తూ విద్యార్థుల మరణానికి కారణమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్,సురేష్,



రంజిత్,రమేష్,రాకేష్ పాల్గొన్నారు.

గోవిందరావుపేట : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షులు సిరిపల్లి జీవన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ మరణాలు పలు కళాశాలలో విద్యార్థుల ఆత్మహత్యలు సంచలనం రేపుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. విద్యార్థుల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనని ప్రజలకు ప్రత్యక్షంగా కనిపిస్తోందని అన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ మండల కమిటీ సభ్యులు మాదాస్ శ్రావణ్ . క్రాంతి. భాను తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : ఫుడ్ పాయిజన్ కారణంగా మృతి చెందిన గురుకుల విద్యార్థుల ప్రాణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఎస్కే రహీం డిమాండ్ చేశారు. గురుకుల విద్యార్థుల మతికి నిరసనగా ఎస్ఎఫ్ఐ ఇచ్చిన విద్యా సస్థల బంద్ మండలంలో విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, గౌతమ్,రాజ్ ,యుగంధర్, తదితరులు పాల్గొన్నారు

ఏటూరు నాగారం ఐటీడీఏ : ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు మరణిస్తున్నప్పటికీ ప్రభుత్వంలో స్పందన కనిపించకపోవడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ అన్నారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థుల ఆత్మహత్యలు సంచలనం సృష్టించి ఒదన్నారు. ఇవి విద్యార్థుల హత్యలు కాదు ప్రభుత్వ హత్యలుగా ప్రత్యక్షంగా కనబడుతున్నాయని, వెంటనే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు ధనుష్, స్వామి, రాకేష్ పాల్గొన్నారు.

కుష్టు రహిత సమాజానికి కృషి చేయాలి

కాటాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వేమ రంజిత్

వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-తాడ్వాయి

కుష్టు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రంజిత్ అన్నారు. శనివారం వైద్యాధికారి రంజిత్, డీపీఎంఓ సంజీవరావుతో కలిసి కుష్టు వ్యాధిపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. మండలంలోని ఆయా గ్రామాలలో డిసెంబర్ 2నుంచి 15వరకు ఏఎన్ఎంలు, ఆశాలు ప్రతి ఇంటికి తిరిగి కుష్టు వ్యాధి నివారణ గురించి అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలపై స్వీయ పరీక్ష చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించి, స్క్రీనింగ్ నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు



తీసుకోవాలని సిబ్బందికి ఆయన సూచించారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు, రాగిరంగు పొడలు, లావుగా మారిన నొప్పితో కూడిన నరములు, కాళ్లు.. చేతుల కండరాల్లో బలహీనత, చేతులు పాదాలు నరాల్లో తిమ్మిర్లు, నొప్పిగా అనిపించని పండ్లు చేతులలో, పాదాలలో ఉండటం తదితర లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారితో పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. కుష్టు నిర్ధారణ పరీక్షలను అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా చేస్తారని, ఎండిటి మందులు సైతం అందిస్తారని తెలిపారు.కార్యక్రమంలో డిపిఎమ్ఓ సంజీవరావు, హెచ్ఈఓ సమ్మయ్య, పీహెచ్ఎన్ రాంబాయి, సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, ఆయా సబ్ సెంటర్ల ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

మంగపేట : కుష్టు వ్యాధి లక్షణాలు గుర్తింపు విధానాలపై ఆశా వర్కర్లకు ఏఎన్ఎమ్‌లకు శనివారం మండ లంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు చిన్నపాక యమున అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధి గుర్తింపు ఉద్యమం డిసెంబర్ 2 నుండి 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కుష్టి వ్యాధిని ఎలా గుర్తించేయాలో ఏఎన్ఎంలకు ఆశావర్కర్లకు అవగాహన కలిగించినట్లు యమునా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ శైలజ హెచ్ వి పద్మ ఏఎన్ఎంలుపాల్గొన్నారు.

మండలస్థాయిలో మొట్లపల్లి విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మండలంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మండలస్థాయి పదవ తరగతి గణిత ప్రతిభా పోటీలలో మండలంలోని జెడ్‌పిహెచ్ఎస్ మొట్లపల్లి పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి పి.అభిరామ్ మొదటి స్థానంలో నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి తెలిపారు.ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన అభినందన



సభలో ఆయన మాట్లాడారు. మండల స్థాయిలో రాణించినందుకు శిక్షణ ఇచ్చిన గణిత ఉపాధ్యాయులు వీరయ్య ఉమారాణి సేవలను కొనియాడారు. పోటీ పరీక్షల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని, జిల్లా స్థాయిలో కూడా మొదటి స్థానంలో నిలవాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి అభిరామ్‌కు బహుమతిని, పోటీలో పాల్గొన్న ఇద్దరు విద్యార్థులు వినయ్,అంజిలకు ప్రశంసా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో నరసింహస్వామి,సంపత్ కుమార్, వీరయ్య, ఉమారాణి, రవీందర్, గ్లోరీ రాణి, శోభారాణి, కవిత, రవి ప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి సీతక్క ధన్యవాదాలు

కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రామప్ప టూరిజంకు రూ.73కోట్ల47లక్షల నిధుల కేటాయింపు

కొత్తగా మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన సీతక్క డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ-ములుగు

ములుగు నియోజకవర్గంలో కొత్తగా మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేసినందుకుగాను రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌లు హైదారాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని శనివారం తన స్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించి ధన్య



వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఎన్నికల సమయంలో టిపిసిసి అధ్యక్షుడి హోదాలో పాదయాత్ర సందర్భంగా రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే మల్లంపల్లి మండలంగా ప్రకటించడం సంతోషకరమన్నారు. ములుగు నియోజకవర్గం పర్యాటక ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వానికి యోనోస్కో గుర్తింపు పొందిన రామప్పకు రూ.73కోట్ల47లక్షలు మంజూరు చేయించినట్టు తెలిపారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన కరపత్రాలు

నవతెలంగాణ-వాజేడు

మావోయిస్టులకు ఆదివాసుల ప్రాణాలు అంటే లెక్క లేదా అని, ఆదివాసి ఐక్యవేదిక ములుగు జిల్లా పేరిట మావోష్టులకు వ్యతిరేకంగా వాజేడు మండలం చెరుకూరు ధర్మవరం గ్రామాల మధ్యలో శనివారం కర పత్రాలు వెలిశాయి. ఇటీవల ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన రమేష్ పంచాయతీ కార్యదర్శి, అర్జున్‌లను



ఇన్‌ఫార్మర్ నెపంతో గొడ్డల్లతో నరికి చంపిన మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసి ఐక్యవేదిక ములుగు జిల్లా పేరిట కరపత్రాలు వెలిశాయి. మావోయిస్టులకు ఆదివాసుల ప్రాణాలు అంటే లెక్క లేదా,అమాయక ఆదివాసులను భయపెట్టి సరుకులు సామాగ్రి వారితో తెప్పించు కుంటూ,తిరిగి ఆదివాసి ప్రాణాలను తీస్తున్నారని కరపత్రాలు పేర్కొన్నారు. ఆదివాసి ప్రజలారా ఇకనైన మేల్కొనండి, మావోయిస్టుల ఉనికి కోసం ఆదివాసులు బలి కావాల్సిందేనా అంటూ లేఖలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ పాలనలో పండుగలా వ్యవసాయం

పీఏసీఎస్ చైర్మెన్ పన్నాల ఎల్లారెడ్డి

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలోనే వ్యవసాయం పండగగా మారిందని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ప్రజా విజ యోత్సవం పండగ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



పిఏసిఎస్ అధ్యక్షులు ఎల్లారెడ్డి, డైరెక్టర్లు, బ్యాంకు సిబ్బంది, రైతులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం అధ్యక్షుడు ఎల్లారెడ్డి మాట్లాడుతూ 22లక్షల మంది రైతులకు 18 లక్షల కోట్ల రూపాయలను స్వల్ప కాల వ్యవధిలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

ట్రైకర్ నిధులు విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ-వెంకటాపురం

ట్రైకార్ రుణాలను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని శనివారం మండలంలో పర్యటించిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, ములుగు కలెక్టర్ దివాకరకు



గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి వినతిపత్రం అందజేశారు. ఏజెన్సీ చట్టాలు అమలు చేయాలని కోరారు. 2021, 22,23 సంవత్సరాల్లో ఆదివాసిల అభివద్ధి కోసం గిరిజన ట్రైకర్ రుణాలు మంజూరు చేసిన విషయం తెలిసిందే. కానీ లబ్ధిదారులకు నిధులు వాళ్ల ఖాతాలో జమ కాలేదని కలెక్టర్ దివాకర్‌కు వివరించారు. వీలైనంత త్వరగా గిరిజన ట్రైకార్ రుణాల విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరారు. వాజేడు, వెంకటాపురం మండలాలను తిరిగి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విలీనం చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రేగా కళ్యాణి

రైతు వేదికల వద్ద ఘనంగా రైతు పండుగ వేడుకలు

నవతెలంగాణ-తాడ్వాయి

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ములుగు జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రేగా కళ్యాణి అన్నారు. శనివారం మండలంలోని తాడ్వాయి, నార్లాపూర్, నర్సాపూర్ (పిఏ) గ్రామాలలోని రైతు వేదిక భవనాల వద్ద మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్‌తో కలిసి ఘనంగా రైతు పండుగ వేడుకలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులను ఉద్దేశించి



ప్రసంగించిన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా చూపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాయంలో వ్యవసాయ అభివృద్ధే ధ్యేయంగా రైతులకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అమలుపరుస్తూ రుణమాఫీ, రైతు భరోసా, పంటకు బోనస్, రైతు బీమా, ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తూ, వారికి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. సన్న వరిధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వడంతో రైతన్నకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 18 వేల కోట్లు చెల్లించి రైతులకు రుణమాఫీ చేయగా మిగిలిన రైతులకు ఈనెల 30న రుణమాఫీ రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కోడి సతీష్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, ఏఈఓలు దుర్గాప్రసాద్, రాజకుమార్, జీవన్‌రెడ్డి, మాజీ సర్పంచులు మంకిడి నర్సింహాస్వామి, పులి నరసయ్య గౌడ్, సీనియర్ నాయకులు బండారి చంద్రయ్య ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ

4

జనగామ

ఆదివారం | డిసెంబర్ 01, 2024 | www.navatelangana.com

భవన నిర్మాణ పనులను పరిశీలించిన కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలో చేపట్టిన మెడికల్ కాలేజీ భవన సముదాయ నిర్మాణ పనులను శనివారం డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ లను ఆదేశించారు. డీఈ రాజేంద్రను నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణం కోసం అధికారులకు కావలసిన సహాయ సహకారాలను అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి సభ్యులు శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మండలఅధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, కౌన్సిలర్ గాదేపాక రామచంద్రం, మోటె శ్రీనివాస్, చిర్రా హనుమంత రెడ్డి, గొలుసుల దుర్గేష్ శివరాత్రి కుమార్, నామాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

హైదరాబాద్ వెల్ నెస్ హాస్పిటల్‌లో మండలం జీడికల్ గ్రామానికి చెందిన పరకాల సునీత ఇటీవల బస్సు నుంచి పడి తీవ్ర గాయాలు కావడంతో శనివారం ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి వారిని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కొండబోయిన రాజు, దేవరాయ రాజు, కొండబోయిన సంపత్, బీరం లక్ష్మరెడ్డి, కొండబోయిన కిరణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

అన్నిదానాల్లో కన్నా అన్నదానం మిన్న

నవతెలంగాణ-జఫర్‌గడ్



అన్నిదానంలో కన్నా అన్నదానం మిన్నా అని ఆర్యవైశ్యులు అన్నారు మండలకేంద్రమైన లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శని వరం మండల ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు మాట్లాడుచూ నెలకు తల్లిదండ్రులు జ్ఞాపకాలు అమావాస్య రోజున ప్రతినెలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని మండల ఆర్యవైశ్యులు నిర్ణయించుకున్నట్లు వారు తెలిపారు. ఆర్యవైశ్యులు అంటేనే సేవా రంగంలో ఎంతో ముందు వరుసలో ఉంటారని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్ ,ఆర్యవైశ్య సంఘం నాయకులు పాలకుర్తి నాగార్జున, దాంశెట్టి రామయ్య, దాంశెట్టి సోమేశ్వర్, బో నగిరి నాగరాజు, బిల్దే హరి శంకర్ , పూర్ణచంద్ర,దొడ్డ రాజు,పట్టురి రవి, అంచురి ప్రశాంత్ పాల్గొన్నారు.

సదరంకు స్లాట్ బుకింగ్ ప్రారంభం

జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి ఎన్. వసంత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

దివ్యాంగులు సదరం క్యాంపులో పాల్గొనేందుకు మీసేవ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి ఎన్. వసంత శనివారం తెలిపారు. సదరం క్యాంపులో మీసేవ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకునే వారికి రెన్యువల్స్ 140 , ఫ్రెష్ 90 ఉన్నాయన్నారు. డిసెంబర్ 10, 12, తేదీలలో ఆర్థోపెడిక్ రెన్యువల్స్70, ఫ్రెష్ 30 ఉన్నాయని, అలాగే ఈనెల 17 తేదీన దష్టిలోపం కు సంబంధించి రెన్యువల్సు 10, ఫ్రెష్ 15 ఉన్నాయని, అదేవిధంగా 20వ తేదీన మానసిక వికలాంగుల లోపంతో ఉన్నవారికి %వీక్మ్% రెన్యూవల్ 15,ఫ్రెష్ 10, %వీక్మ% రెన్యువల్స్ 15, ఫ్రెష్ 15 ఉన్నట్లు తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారు 27వ తేదీన రెన్యువల్స్ 30, ఫ్రెష్ 20 ఉన్నాయన్నారు. రెన్యువల్/ ఫ్రెష్ చేసుకునే వికలాంగులకు మీ సేవ కేంద్రం లో సదరం స్లాట్ బుకింగ్ అందుబాటులో ఉంటుందన్నారు. అర్హులైన సంబంధిత వికలాంగులు సదరం స్లాట్ బుక్ చేసుకున్న వారి ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చిన తేదీలలో కొత్తవారికి, రసీద్ లో ఉన్న తేదీలలో రెన్యూవల్ వారికి ఆయా తేదీలలో మీసేవ రసీదు, డాక్టర్ రిపోర్ట్ లు, ఆధార్ కార్డ్ తో ఫోటోలు, ఎక్స్ రే లతో జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ జనగామ లో ఏర్పాటు చేసిన వికలాంగుల సదరం క్యాంపుకు హాజరుకావాల్సిందిగా కోరారు. మీ సేవ లో స్లాట్ బుకింగ్ కు 35 రూ.లు మాత్రమే చెల్లించాలని, అంతకంటే ఎక్కువ రుసుము తీసుకున్న నిర్వహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. సదరం సర్టిఫికెట్ లో ఒకసారి

తిరస్కారానికి గురైన వారి వివరాలు ఐ.డి. సాఫ్ట్ వేర్ లో తొలగింప బడదని తెలుపనైనది. ప్రస్తుతం వాస్తవంగా ఉన్న వికలాంగులు అపి లెట్ మేరకు జిల్లా ఆసుపత్రి లోని మెడికల్ బోర్డ్ ను సంప్రదించాలన్నారు. జిల్లా లోని వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

నేటి మాలల 'సింహగర్జన'ను జయప్రదం చేయండి



నవతెలంగాణ-జనగామ

నేడు హైదరాబాద్ సికింద్రాబాద్లోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించు మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గద్దల సాయికుమార్ పిలుపునిచ్చారు. మాలల సింహ గర్జన సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ అంబేద్కర్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయి గద్దలసాయి మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ అభిప్రాయాన్ని సుప్రీంకోర్టు రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రకటించింది అన్నారు. సుప్రీంకోర్టు వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా నిర్వహించే మాలల సింహ గర్జన సభకు జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున మాలలు తరలిరావాలని కోరారు. రాజ్యాంగం ప్రకారం ఎస్సీలకు రావలసిన నిధులతో పాటు రిజర్వేషన్ శాతాన్ని ఎంత ఉందని కొట్టడాల్సిన పరిస్థితిలో వర్గీకరణ కోసం కొట్లాడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, పథ్వి రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

నవతెలంగాణ ఎఫెక్ట్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, గురుకులాలలో విద్యార్థులకు న్యాయమైన వంటకాలు చేసి పౌష్టిక ఆహారం అందించాలని ఆర్డీవో గోపిరం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందుకున్న వంటకాల మెనూను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఉండాల్సిన మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని లేనిదేనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీరు వెంట తహసిల్దార్ ప్రకాశ్.ఎంపీడీవో మల్లికార్జున్, మీరు వెంకటరెడ్డిలు ఉన్నారు.

మున్నూరు కాపు సంఘం మండల యూత్ ఉపాధ్యక్షునిగా శ్రీకాంత్

నవతెలంగాణ-పాలకుర్తి

మున్నూరు కాపు సంఘం మండల యూత్ ఉపాధ్యక్షుడిగా మండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన వీరమల్ల శ్రీకాంత్ ను నియమిస్తూ శనివారం మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కొండపల్లి కుమారస్వామి, మండల యూత్ అధ్యక్షుడు నాసం సురేష్ లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘంలో యువకుల సమస్యల పరిష్కారం కోసం యువకులను ఐక్యం చేసి ఉద్యమిస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. శ్రీకాంత్ నియామకం పట్ల వీరమల్ల రాజు, రాగం కొమురెల్లి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

నాణ్యతగల భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలి

నవతెలంగాణ-పాలకుర్తి



గురుకుల పాఠశాలల్లో విద్యార్థినీలకు నాణ్యత గల భోజనాన్ని మెనూప్రకారం అందించాలని తహసిల్దార్ పి.శ్రీనివాస్ ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. శనివారం మండలంలోని గూడూరులో గిరిజన గురుకుల బాలికల పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీచేశారు. వంటగదిని, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లోని విద్యార్థినిలకు నాణ్యత గల భోజనం అందించి వారి ఆరోగ్యాలను కాపాడాలని లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. విద్యార్థినిలు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పంటలను పరిశీలించిన తహసిల్దార్ సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్, ఆర్.రాకేష్, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- **కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ**



నవతెలంగాణ-జనగామ

ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ.రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాల సందర్భంగా తెలంగాణలో పదేళ్ల ప్రయాణం గురించి, కల్లుగీత వృత్తిలో ఉపాధి అంశంపై జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా సదస్సులో వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సదస్సు నిర్వహించి, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి రాష్ట్ర ప్రతినిధి బృందం ఇప్పటికే రెండుసార్లు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. వృత్తిలో ప్రమాదం వలన వందలాదిమంది గీత కార్మికులు చెట్టుపై నుండి పడి చనిపోవడం, వికలాంగులు కావడం జరుగుతుంది. ఇప్పటికే 520 మంది ప్రమాదానికి గురయ్యారు వీరిలో 76 మంది చనిపోయారంటే ఎంత ప్రమాదమో అర్థం చేసుకోవచ్చునన్నారు. వీటి నివారణకు చర్యలు తీసుకోవాలని, వత్తి చేసే వారందరికీ సేఫ్టీ మోకులు ఇవ్వాలని అన్నారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు పది లక్షలు రూపాయలు ఎక్స్ గ్రేషియా, నెలరోజుల్లోపు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు అయినా ఇప్పటివరకు ఎవరికీ ఇవ్వలేదు అన్నారు. ఎక్సైజ్ మినిస్టర్ తక్షణమే వీటిపై స్పందించాలని డిమాండ్ చేశారు. టాడి కార్పొరేషన్ నుండి ఇచ్చే తక్షణ సహాయం తీవ్ర జాప్యం జరిగింది వాటిని వెంటనే అందివ్వాలి అన్నారు. ప్రతి జిల్లాలో నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమ ఏర్పాటు చేసి యువతి యువకులకు ఉపాధి కల్పించాలి అన్నారు. చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి జీవో నెంబర్ 560 ప్రకారం 5 ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలని, నందనములో తాటి ఉత్పత్తుల పరిశ్రమ పనులు తక్షణమే పూర్తి చేసి గీత కార్మికులకు ఉపాధి కల్పించాలి అన్నారు.

బీసీ కమిషన్ మెంబర్ రంగు బాలలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ సంఘం చెప్పినటువంటి సమస్యలను ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల దష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. సుప్రజ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్‌మాట్లాడుతూ గీత కార్మికులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి కావాలని అన్నారు. బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలోఅన్ని కులాల సహకారంతో ఎక్కువ మంది గెలిచి అభివద్ధి చేసి చూపించాలన్నారు. గౌడ కుటుంబంలో చదువుకునే పిల్లలకు హాస్టల్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి మాట్లాడుతూ ప్రభుత్వం అన్నమాట ప్రకారం జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలన్నారు. జిల్లాలోని ప్రతి గీత కార్మికుడికి సేఫ్టీ కిట్టు ఇవ్వాలని జిల్లా కార్యదర్శి వెంకట మల్లయ్య అన్నారు.

ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోకు కనకా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు , రాష్ట్ర గౌరవ సలహాదారుడు భీమగోని చంద్రయ్య ,పాపన్న ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు సట్ల ప్రభాకర్ , కమ్మగాని నాగన్న, కనకట రాజయ్య, జిల్లా అధ్యక్షులు అబి గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు-జొన్నగోని శ్రీనివాస్, పరిధిల భాస్కర్, వడ్లకొండ వెంకటేష్, బసవగాని మహేందర్, మాచర్ల రఘు రాములు, యాదండ్ల పరంధామ, భీమగోని శ్రీధర్, మేకపోతుల ఆంజనేయులు,బండి కొండయ్య, మార్క ఉపేందర్, బండపల్లి శంకరయ్య, గడ్డం రాజు, ఉప్పునుంతల అయోధ్య, కుర్ర రాజు, నాయిని యాదగిరి, పల్సాని చంద్రమౌళి, దేశగాని శ్రీశైలం, బైరగోని వెంకటయ్య ఘనగాని రమేష్, మాచర్ల ప్రవీణ్, కుర్రెముల సిద్దయ్య, కుర్రెముల పరశురాములు, బుర్ర ఆంజనేయులు, గట్టు రమేష్ పోతుగంటి కష్ణమూర్తి ,బాల్నే రాజయ్య, బుర్ర లక్ష్మీనారాయణ గొల్లపల్లి మురళి, గోపగాని యాదగిరి, గోపగోని శ్రీధర్, తాళ్లపల్లి పోశయ్య ,దూడల నాగయ్య, బాల్నె ఉమాపతి,గైన శ్రీనివాస్, బాల్నే రవి, కమ్మగాని నాగన్న, సారయ్య కమ్మగాని పరమేష్, నరేష్ యాదగిరి, దూడల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు త్వరగా పూర్తి చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి లు డిమాండ్ చేశారు. జనగామ పట్టణంలో మైనార్టీ కాలనీలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన నిర్మాణ పనులను సిపిఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా జోగు ప్రకాష్, బూడిది గోపి మాట్లాడుతూ జనగామ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్థలాన్ని 1 ఎకరం 15 గుంటలు భూమిని చొల్లేటి ప్రభాకర్ రెడ్డి కబ్జా చేసుకుంటే సిపిఎం పార్టీ ఆ భూమిలో పేదలను సమీకరించి ఇండ్ల స్థలాల కోసం గుడిసెలు వేశారని గుర్తు చేశారు. కాగా ఈ సంఘటనలో సిపిఎం నాయకులు పై కేసులు పెట్టి జైల్లో పాలు చేశారని అన్నారు. అయినా భూమి కోసం న్యాయపోరాటం చేయగా ప్రభుత్వ భూమిగా గుర్తించారని చెప్పారు. ఈ భూమిని సిపిఎం పోరాటంతో సాధించుకున్నాం అన్నారు. ఈ భూమిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను నిర్మిస్తుంటే చాలా సంతోషించాం, కానీ ఐదున్నరేళ్ల గడుస్తున్నా పూర్తి కాకపోవడం చాలా బాధాకరం అనే ఆవేదన వ్యక్తం చేశారు. అసంపూర్తిగా ఉన్న మార్కెట్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ ఎక్కడ చూసినా మద్యం బాటిల్స్ గ్లాసులు అన్ని ఉన్నాయి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాదవుతున్నా ఇప్పటివరకు కూడా పనులు జరగడం లేద న్నారు. నిర్వహించిన కొద్దిపనులు కూడా మున్సిపల్ చైర్మన్ కొందరు కౌన్సిలర్లు కమిషన్లకు కక్కుర్తి పడి నాసిరకం పనులుగా నిర్వహించారన్నారు.

ఆ పనులలో నాణ్యత లేక ఎక్కడికక్కడ ?



పెచ్చులు ఊడిపోతూ నెర్రలు బారుతున్నాయన్నారు. మునిసిపల్ చైర్ పర్సన్ కమిషన్లపై పెట్టిన శ్రద్ధ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన నిర్మాణం పై చూపలేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ చొరవ తీసుకొని పెండింగ్ పనుల ను 15 రోజుల్లో పూర్తి చేయాలని లేకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పట్టణ ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి, పల్లెర్ల లలిత, బొట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్, శాఖ కార్యదర్శిలు భాషాపాక విష్ణు, బండ సౌందర్య,ధరావత్ మహేందర్, గచ్చుగల వెంకటేష్, షాగా ప్రమీల, దూసరినాగమణి, గుగ్గిళ్ళ లక్ష్మి, అండాలు, మాదాసి సుధాకర్, పోతునూరి కనకాచారి, వైద్యనాయక్, యాకుబ్బి, గోరింటి, సలీమా పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-బచ్చన్నపేట



రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ అంశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ప్రభుత్వ పాఠశాలలబంద్ పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలుబంద్ నిర్వహించారు. అనంతరం మండల కార్యదర్శి దండుగుల మురళీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేని పేదలు ఎందరో తమ కన్న బిడ్డల భవిష్యత్తు కోసం ప్రభుత్వ విద్యనే ఆధారమని భావించి సంక్షేమ హాస్టళ్ల, గురుకుల పాఠశాలల్లో చేర్పిస్తుంటే ప్రభుత్వమైతే, విద్యారంగం పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. బాల బాలికలకు కార్పొరేట్ స్థాయి విద్యనూ అందిస్తున్నామని చెబుతున్నారు తప్పా క్షేత్ర స్థాయిలో ఎస్సి, ఎస్టీ, బీసీ మైనార్టీ లాంటి గురుకుల లు వసతి గృహాలు ప్రభుత్వ పాఠశాలను జిల్లా అధికారులు పర్వేక్షణ లేదని మాటలు చెప్తున్నా ప్రభుత్వం ఆచరణలో మాత్రం ప్రాణాలు పోయినా పట్టించు కోవడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులలు , వసతి గృహాల్లో హాస్టల్లో విద్యార్థులకు అన్నంలో పురుగులు రావడం, ఆహారం కల్తీ జరగడం, ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల అస్వస్థత, హాస్టల్లోకి వన్య ప్రాణులు రావడం లాంటి ఘటనలతో ఎంతో మంది విద్యార్థుల ప్రాణాలుపోతున్నా కూడా ప్రభుత్వం స్పందించడం లేదని ప్రభుత్వం పై వారు మండి పడ్డారు. ఇలాంటి పరిస్థితిలో విద్యార్థుల భ యాందోళనలకు గురవుతున్నారన్నారు. ఇలా నేడు హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కరించకపోతే హాస్టల్ అంటే విద్యార్థులకు, తల్లి దండ్రులు భయం తో ధడేల్ అనే పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ విద్యాసంస్థల లో చదివే విద్యార్థులకు న్యాణ్యమై భోజనం ఏర్పాటు చేయాలనీ నిర్లక్ష్యం చేస్తున్న ఆఫీసర్స్, వార్డెన్స్ పై చెర్యలు తీసుకునే వరకు పెద్ద ఎత్తున్న ఉద్యమలు చేస్తాంఅన్నారు. ఈ కార్యక్రమం మండల కమిటీ సభ్యులు సాగర్,అఖిల్, నిఖిల్, ముఖేష్, యుగంధర్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు వామపక్ష సామాజిక శక్తులు ఏకం కావాలి

ఎంసీపీఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

నవతెలంగాణ-పాలకుర్తి

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజా పోరాటాలకు వామపక్ష సామాజిక శక్తులు ఏకం కావాలని ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి నారగోని రవి పిలుపునిచ్చారు. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో 29, 30 తేదీలలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాల్లో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ఆదాని,అంబానీలకు కట్ట పెట్టేందుకు కుట్రలు చేయడంతో కేంద్ర ప్రభుత్వంపై రైతులు కన్నెర్ల చేశారని తెలిపారు. రైతుల ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకుందని అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా కంపెనీల పేరుతో సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ ప్రాంతంలోని లగచర్లలో ఫార్మా కంపెనీలు ఏర్పాటుకు వామపక్షాలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలను సంప్రదించకుండా నోటిఫికేషన్ జారీ చేయడంతో లగచర్ల లో గిరిజన రైతులు వామపక్షాల అండదండలతో తిరగబడ్డారని తెలిపారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం లగాచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూసేకరణను విరమించుకుందని అన్నారు.రెండు సంఘటనలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లకు చెంపపెట్టుగా మారాయని అన్నారు. పరిశ్రమల స్థాపనకు వ్యతిరేకం కాదని, ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని పరిశ్రమలను ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. మహిళలకు తెలంగాణ రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణాన్ని స్వాగతిస్తున్నామని,



మహిళల ప్రయాణాన్ని దృష్టిలో పెట్టుకొని బస్సులను పెంచాల్సిన ప్రభుత్వం 3వేల బస్సులను రద్దుచేసిందని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, రైతుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ నెలలో ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.

పార్లమెంటు సమావేశాల్లో స్వామినాథ కమిషన్ నివేదికను ఆమోదించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం వామపక్ష సామాజిక శక్తుల ఆధ్వర్యంలో ఫిబ్రవరిలో ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, వనం సుధాకర్, గోనె కుమారస్వామి, కుంభం సుకన్య, మట్టయ్య రమేష్, ఎస్కే నజీర్, శ్రీనివాస్, చంద్రయ్య, మాలోతు జబ్బర్ నాయక్, రాగ సుధ, కళావతి, సావిత్రి, వెంకన్న, గుగులోతు అరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం కప్ క్రీడలకు పటిష్టమైన ఏర్పాట్లు

- **అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**



నవతెలంగాణ-జనగామ

డిసెంబర్ 7వ తేదీ నుండి 21వ తేదీ వరకు జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించు సీఎం కప్ క్రీడలకు పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. సింగారం జనగామ మున్సిపల్ పరిధిలోని ధర్మకంచ మినీ స్టేడియం లో సిఎంకప్ క్రీడల నిర్వహణకు చేపట్టవలసిన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సిఎంకప్ క్రీడలను డిసెంబర్ 7వ తేదీ నుండి 21వ తేదీ వరకు చేపడుతున్నందున ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు.

డిసెంబర్, 7వ తేదీ నుండి 8వ తేదీ వరకు గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడలు నిర్వహిస్తామని, అదే నెలలో 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలోను, 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడా ప్రాంగణం సమాంతరంగా ఉండాలన్నారు.చెత్త చెదారం తొలగించి నిరంతరం శుభ్రంగా ఉంచాలన్నారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యాలను కల్పించాలని, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకట రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రతీ నెల పరిశీలన లో భాగంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శనివారం జనగాం సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనగాం ఆర్డీఓ గోపిరాం, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

డేటాఎంట్రీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కలెక్టర్ కార్యాలయం లోని జీ6, జీ5/ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన బచ్చన్నపేట మండల సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఆన్ లైన్ కంప్యూటరీకరణ కేంద్రాన్ని శనివారం కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ సంద ర్శించి, డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఈరోజు ఎవరెవరు ఎన్ని ఫారం లు నమోదు చేశారు, ఇప్పటివరకు ఎన్ని పూర్తి చేసారు అని డేటా ఆపరేటర్ లను కలెక్టర్ అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు చేయరాదన్నారు. ప్రతి కుటుంబం సమగ్ర వివరాలను క్షుణ్ణంగా, సజావుగా నమోదు చేయాలని సూచించారు.

ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకానికి దరఖాస్తులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకము క్రింద ఉపకార వేతనములకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు అందించాలని బి.సి.సంక్షేమశాఖ అధికారి బి.రవీందర్ శనివారం తెలియజేశారు. రాష్ట్రంలోని అల్ప సంఖ్యాక వర్గాల వారు విదేశాలలో పై చదువుల నిమిత్తం ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకము క్రింద పై చదువుల నిమిత్తం అమెరికా, కెనడా, లండన్, ఫ్రాన్స్,జర్మనీ, జపాన్, దక్షిణకొరియా, సింగపూర్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వెళ్ళే వారు దీనికి అర్హులుగా పేర్కొన్నారు. ఈ పథకము క్రింద ఎంపిక చేయబడిన ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్/ ఆర్థిక సహాయము క్రింద రూ.20లక్షల రెండు విడతలో చెల్లిస్తారని, విమాన ప్రయాణ చార్జీలు రూ.60వేలు మించకుండా చెల్లించడం జరుగుతుందన్నారు. ఆధార్‌కార్డు, విద్యార్థిని విద్యార్థులకు వయసు 35 ఏళ్లకు మించరాదని, తల్లి తండ్రుల వార్షిక ఆదాయం రూ.5లక్షలు మించరాదన్నారు. కమ్యూనిటీ సర్టిఫికెట్, తహసిల్దార్‌చే జారీ చేసినది, విద్యార్థిని, విద్యార్థులు మైనారిటీ వర్గాల వారై చెందిన వారై ఉండాలని, ఒక కుటుంబం నుండి ఒక విద్యార్థికి ఒకసారి మాత్రమే దరఖాస్తుకు అవకాశమని, విద్యార్థులు డిగ్రీ/ ఇంజనీరింగ్ లో 60శాతంమార్క్సపొంది పోస్ట్ గ్రాడ్యువేషన్ లో చేయుటకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 60 శాతం మార్క్ లు పొంది పి.హెచ్.డి. చేయాలనుకునే వారు అర్హులన్నారు. (స్ప్రింగ్ సీజన్-2024)జనవరి 2024 నుండి జూలై 2024 వరకు ఎంపిక చేయబడిన విదేశీ

యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండాలని, జీఆర్ఈ / టోఫెల్/ జీఎంఏ టి/పిటిఈ/ ఐఈఎల్టిఎస్ వీటిలో ఏదైనా రెండింటిలో కనీస మార్కులతో అర్హత కలిగి ఉండాలన్నారు. 2024 ఆగస్టు 1 నుండి 2024 డిసెంబర్ 31 వరకు కాలపరిధిలో ఉన్నత విద్యకు వెళ్లినవారు అర్హులన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు **www.telanganaepass.cgg.gov.in** వెబ్ సైట్ ద్వారా డిసెంబర్, 1వ తేదీ నుండి 31, డిసెంబర్ వరకు 5గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు 2 సెట్లను జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో 2025 జనవరి 20వ తేది లోగా సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు వెబ్సైట్ ద్వారా గాని ఫోన్ నెంబర్ 9951933034, 9059679793 లను సంప్రదించాలన్నారు.

కేజీబీవీలో ఇంగ్లీష్ గెస్ట్‌ఫ్యాకల్టీకి దరఖాస్తులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలోని నిర్వహిస్తున్న కేజీబీవీ పాఠశాలలో ఇంగ్లీష్ పూర్తిగా నేర్పించడానికి ఆసక్తి గల మహిళ అభ్యర్థులు సోమవారం ఉదయం 9 గంటలకు పాఠశాల ఆవరణలో సంప్రదించాలని పాఠశాల ప్రిన్సిపల్ గీత తెలిపారు. నెలకు 23 వేల జీతం ఇవ్వబడునని తెలిపారు. అభ్యర్థులు ఎంఏ బీఈడీ, ఇంగ్లీష్ చేసి ఉండాలని అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం డిసెంబర్ 01, 2024 www.navatelangana.com

ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం..



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు భువనగిరి మధులు ప్రభుత్వంపై మండిపడ్డారు ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో శనివారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో విద్యాసంస్థల బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముగ్గురు విద్యార్థులు, ఫుడ్ పాయిజన్ కావడం వల్ల చనిపోయారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు మెరుగైన భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి వికాస్, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ సంఘాల నాయకులు విజయ్ రాకేష్, మహేష్, నవీన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

నవతెలంగాణ-చిన్నగూడూరు

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పీడీ ఎస్‌యూ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు చిన్నగూడూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూలోమాట్లాడారు. విద్యార్థులకు పూర్తి స్థాయిలో వసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, సౌకర్యాలు, ఉపాధ్యాయుల కొరత వేధిస్తున్నదన్నారు. విద్యాశాఖ అధికారులు తమకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, మహేష్, వీరన్నలుఉ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాస్తారోకో..

నవతెలంగాణ-గార్ల:

ప్రభుత్వ సంక్షేమ బడుల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనల నేపథ్యంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు శనివారం ప్రభుత్వ పాఠశాలల బంద్ మండలంలో విజయవంతం అయింది. ఈసందర్భంగా మండల కేంద్రంతో పాటు పినిరెడ్డిగూడెం, గోపాలపురం, ముల్కనూరు, సీతంపేట తదితర గ్రామాలలో పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలను మూసి వేసి స్థానిక నెహ్రూ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ సంఘాల జిల్లా నాయకులు మునగాల మహేష్‌కుమార్, సింహాద్రి, ఎం.లోకేష్‌లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యాశాఖ, వసతిగృహాలు, గురుకులాలు, కేజీబీవీలపై రివ్యూ చేసి, సమస్యలు పరిష్కారం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈబంద్‌కు డీవైఎఫ్ఐ, పీవైఎల్ యువజన సంఘాలు మద్దతు ప్రకటించి బంద్‌లో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు ఉదయ్, పవన్, సతీష్, రాజేష్, వి.కొండయ్య, టి.నవీన్, సీహెచ్.గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రైతే రాజు పండుగ విజయోత్సవ వేడుకలు..

సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డికి సన్మానం..



నవతెలంగాణ-బయ్యారం:

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక సహకార సంఘంలో రైతు విజయోత్సవ వేడుకలలో భాగంగా సంఘ రైతులకు స్వీట్లు తినిపించి రైతే రాజు పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు వ్యవసాయరంగానికి రూ.54,280 కోట్లు ఖర్చు చేసిందని ఆ ఘనత కేవలం ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఒక్క రుణమాఫీ రూ.22 లక్షల 22 వేల 67 మందికి 18 వేల కోట్లు వెచ్చించిందని, సన్న రకం వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తుందని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తుందని, రైతుకు పెట్టుబడి సాయం, వరదల వల్ల పంటనష్టానికి ఆర్థిక సాయం, రైతు బీమా కవరేజీ ప్రీమియం చెల్లింపులు, పచ్చి రొట్టె ఎరువు తయారికి సబ్సిడీ అందజేస్తుందని, మార్క్ ఫేయిడ్ ద్వారా ధాన్యం సేకరిస్తుందని, వ్యవసాయ సంబంధిత నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి కోట్ల రూపాయలు చెల్లిస్తుందని, ఆర్టికల్చర్ ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీ అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు నిర్మాణాలు చేపడుతుందని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే బయ్యారం సహకార సంఘంలో 981 మంది రైతులకు దాదాపు రెండు కోట్లకు పైగా రుణమాఫీ వచ్చిందని, వచ్చిన రుణమాఫీలో తిరిగి పట్టా పాస్ పుస్తకాలు ఉన్న రైతులకు 596 మంది రైతులకు క్రాప్ లోన్లు మంజూరు చేసామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతే రాజు పండుగను రైతుల సమక్షంలో జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. అనంతరం రైతుల సమక్షంలో సంఘ డైరెక్టర్లందరూ చైర్మన్ మూల మధుకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్, జూలకంటి సీతారామరెడ్డి, చాగర్లమూడి భాస్కర్, చెరుకుపల్లి నాగమణి, కసనబోయిన శ్రీనివాస్, తెల్లం భిక్షం, బండారి మల్లయ్య, రైతులు కంబాల ముసలయ్య గండ్రాతి సత్యనారాయణరెడ్డి, కొల్ల వెంకటేశ్వర్లు, రాసమల్ల నాగేశ్వరరావు, పగడాల శ్రీనివాస్, సంఘ సిబ్బంది అనూష, సురేష్, వెంకటేష్, మధాకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనకర్‌రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధిపైన ప్రజలు అందరూ అవగాహన కలిగి ఉండాలని వారికి అవగాహన కల్పిం చేలా ఆరోగ్య సిబ్బంది కృషి చేయా లని డాక్టర్ మానస, డిప్యూటీ పారామెడిల్ వనకర్‌రెడ్డిలు సూచించారు. డిసెంబర్ 2 నుండి డిసెంబరు 15 వరకు కుష్టు వ్యాది గుర్తింపు సర్వే చేపట్టనున్న సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్ సూపర్ వైజర్లు, ఎఎన్ఎంలు, ఆశాలకు కుష్టు వ్యాధిపైన అవగాహన కల్పించారు. 14 రోజుల పాటు 81 టీంలు 81 మంది వాలంటీర్లు కలిపి మొత్తం 162 మందితో ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి ఇంటిలోని అందరికీ పరీక్షలు చేసి ఎవరైనా కుష్టు వ్యాధికి సంబంధించిన లక్షణాలు ఉన్నట్లు నిర్ధారణ అయితేవారికి వెంటనే బహుళ ఔషద చికిత్స అందజేయడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధి ప్రాథమిక దశలో తెలుపు రంగు, గోధమ రంగు, ఎరుపు మచ్చలు వాటిపై స్పర్శజ్ఞానం కోల్పోవడం, చెమటలు రాకపోవడం,ం రోమాలు ఊడి పోవడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి లక్షణాలు ఉన్నట్లయితే దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని కోరారు. కుష్టు వ్యాది ప్రాథమిక దశలో గుర్తించడం వల్ల అంగ వైకల్యం అరికట్టవచ్చని తెలియచేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతో అవసరం

ఎస్సై వెంకటరాములుకు సన్మానం..



నవతెలంగాణ-మహబూబాబాద్

పోలీస్ విధులు నిర్వహించే అధికారులకు కుటుంబ సభ్యులకు ప్రోత్సాహం ఎంతో అవసరమని అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య అన్నారు. పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి ప్రస్తుతం మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తు పదవీ విరమణ పొందిన ఎస్సై పి.వెంకటరాములు కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య వారిని శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు, రూరల్ సీఐ శరవయ్య, ఆర్ఐ అడ్మిన్ అనిల్, రూరల్ ఎస్సై దీపిక, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు సీఐటీయూలో చేరిక..



నవతెలంగాణ-మహబూబాబాద్/గార్ల:

డోర్నకల్ మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు 40 మంది శనివారం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దారా స్నేహబిందు, సీఐటీయూ మండల కన్వీనర్ దాసరి మల్లేశంల సమక్షంలో సీఐటీయూలో చేరారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్లకి రూ.రెండు లక్షలు, ఆయాలకు రూ.లక్ష చెల్లించేలా జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలతో పాటు కనీస సౌకర్యాలు అమలు చేయాలని కోరారు. అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటలు నిర్వహించే సీఐటీయూలో అంగన్‌వాడీలో చేరడం అభినందనీయమని తెలిపారు. సీఐటీయూలో చేరిన వారిలో భద్రకాళి, వీరమ్మ, శిరీష, ఉమాదేవి, నీరజ, శారద, అనిత, వసంత, మంగాబాయి, భారతి, పద్మ, సలీమా, ఇందిరా, కళావతి తదితరులున్నారు.

విద్య వైద్యం శానిటేషన్‌లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

సర్వే డాటా ఎంట్రీ వేగంగా స్పష్టంగా నమోదు చేయాలి

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

వసతి గృహాలు విద్యా, వైద్యం శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీ వేగంగా స్పష్టంగా నమోదు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దానిని కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్విత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీర బ్రహ్మచారిలతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉన్న అన్ని విభాగాల 1221 పాఠశాలలు, 127 వసతి గృహాలు, మొత్తం (1348) ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఫుడ్ కమిటీ ద్వారా తనిఖీలు చేసి నివేదికలు సమర్పించాలని, ప్రత్యేక అధికారులు సంబంధిత ఆర్సీవోలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రిన్సిపాల్స్ ప్రతినిత్యం మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, అందించాలని, నాణ్యమైన సరుకులను అందించాలని, నిల్వచేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉండాలన్నారు. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు-24, జిల్లాలో ఇప్పటికే రాష్ట్ర స్థాయి సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించడం జరి గిందని, జిల్లాలోని సాంస్కృతిక సారధులచేత మూడు బృందాలుగా విభజించి ప్రభుత్వం సూచనల ప్రకారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రత్యేక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించుటకు తెలిపినందున, జిల్లాలో 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు విద్యాశాఖ, వైద్య ఆరోగ్య స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ టీజీ ఎఫ్‌డీఎఫ్, పీఆర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్, విద్యుత్, హోం, పరిశ్రమలు, తదితర శాఖలపై రోజువారి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగు తున్నాయని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రైతులకు త్వరగా డబ్బులు జమ అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీ స్పష్టంగా వేగంగా చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వసతి గృహాలు, పాఠశాలలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై తనిఖీలు నిర్వహిస్తూ నివేదికలు సమర్పించాలన్నారు. ఈసమీక్షా సమావేశంలో డీసీవో వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో పురుషోత్తం, ఎస్ఈ ఎన్‌పీడీసీఎల్ నరేష్, డీహెచ్‌వో, మరి యన్న, ఈఈ భీమ్లా నాయక్, డీపీవో హరిప్రసాద్, డీఈవో రవీందర్‌రెడ్డి, డీఎస్‌ఓ ప్రేమ్‌కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

గిరిజన రైతుల కష్టం వృధా కాలేదు..

మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-కురవి

లగచర్లలో గిరిజన రైతులు పోరాటం చేసి విజయం సాధించారని, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీ వెళ్లిన రైతుల పోరాటం వృధా కాలేదని, ఆ విషయంలో మహబూబాబాద్ గిరిజన రైతు మహాధర్నా మద్దతు కీలకమయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం కురవి మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం లగచర్ల విషయంలో వెనక్కి తగ్గడం రైతు విజయమన్నారు. ముందుగా మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలని సందర్శించి విద్యార్థుల కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి అల్పాహారం స్వీకరించారు. అనంతరం విలేకరులతో మాటాడుతూ రాష్ట్రంలో ఇప్పుడున్న గురుకుల పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య నాణ్యమైన ఆహారం అందకపోవడం, ఈవిషయంలో రాష్ట్ర మంత్రి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మీద, బిఆర్ఎస్ పార్టీ వ్యక్తుల పేర్లు తీసుకురావడం అనేది కరెక్ట్ కాదని తెలిపారు. విద్యార్థుల సమస్య పరిష్కారం చేయమంటే రాజకీయాలు చేస్తున్నారని, ఈరాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని గతంలో కేసీఆర్ సంకల్పించి అనేక సమస్యలు పరిష్కరించి ప్రపంచ స్థాయిలో గురుకుల విద్యార్థులను నిలిపారు. కాని ఇప్పుడున్న పరిస్థితులు చూస్తే పిట్టల్లా రాలుతున్న విద్యార్థులు, వారి కుటుంబ ఆర్తానాదాలు వర్ణనాతీతమని, వారి సమస్యలను ఇప్పుడున్న ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోగా వారిపైనే ఆరోపణలు చేయడం, ఇంటి దగ్గర నుండి తినుబండారాలు తెచ్చుకొని ఆస్పత్రి పాలయ్యారని ఒక మంత్రి మాట్లాడతారని, ఇటీవల మరో మంత్రి సీతక్క మాట్లాడుతూ నిరాధారమైన ఆరోపణలు చేశారు. ఇదే సీతక్కని ఒకటే విషయం అడుగుతున్నా సీతక్క మీరు ఎప్పుడైనా ఏఒక్క విద్యార్థిని గాని ఒక పాఠశాలను గాని తనిఖీ చేశారా.. మరి అక్కడున్న పరిస్థితులు చక్కదిద్దే విధంగా సహకరించారా అని నేను అడుగుతున్నా. ఇంకో మంత్రికి కోర్టు మొట్టికాయలు వేసినా కూడా బుద్ధి రావడంలేదని, మరి రాష్ట్ర ప్రభుత్వం మహిళా మంత్రులను ముందు పెట్టి మాట్లాడిస్తున్నారని, మిమ్మల్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయాలనుకునే ధోరణిలో మార్పు రావాలి. ఈఅసమర్ధ కాంగ్రెస్ పాలనలో బలవుతున్నది అమాయక విద్యార్థులు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. విద్యాశాఖ మంత్రి లేడు, సోషల్ వెల్ఫేర్‌కు మంత్రి లేరూ, ఇంత దౌర్భాగ్యం ఎప్పుడూ చూడలేదని, గత ప్రభుత్వంలో కేసీఆర్ 276 ఉన్న గురుకుల పాఠశాలలని 1018కి పెంచిన చరిత్ర గత ప్రభుత్వానిదని, గురుకుల సెక్రటరీగా గతంలో పని చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురించి తప్పుగా మాట్లాడుతున్నారు. ప్రవీణ్ కుమార్ ప్రమేయం ఉందని అంటున్నవారిని నేను అడుగుతున్నాను. ఇప్పుడు ప్రభుత్వం ఉన్నది మీరే కదా వారిని పట్టుకోవచ్చు కదా మీకు చేతకావడం లేదా ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయకుండా ఇకనైనా బుద్ధి తెచ్చుకొని మంచిగా పని చేసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందాలని కోరుతున్నానన్నారు. బీఆర్ఎస్ పార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల మీద కమిటీ వేసిందని, కమిటీ అన్ని గురుకుల పాఠశాలలు తిరిగి వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీ సమావేశాలలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. ఈకార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరహరిగౌడ్, బోడ శ్రీను, నెహ్రూనాయక్, బాధే నాగయ్య అల్లూరి కిశోర్ వర్మలు పాల్గొన్నారు.

గొల్ల కురుమలకు నగదు బదిలీ చేయాలి

జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు యాకయ్య

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-పెద్దవంగర:

రెండో విడత గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా డీడీలు కట్టిన గొల్ల, కురుమలకు ప్రభుత్వం వెంటనే నగదు బదిలీ చేయాలని జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొమ్మనబోయిన యాకయ్య యాదవ్ అన్నారు. గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ వీరగంటి మహేందర్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని గొల్ల కురుమలను మోసం చేస్తుందన్నారు. ఎన్నికల ముందు బీసీ డిక్లరేషన్, గొల్ల, కురుమలకు గత ప్రభుత్వం గొర్రెలను ఇస్తామని చెప్పి, గొల్ల కురుమలను మోసం చేసిందని చెప్పారు. గొర్రెల పంపిణీకి బదులుగా రూ.రెండు లక్షల నగదు బదిలీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. హామీ ఇచ్చి కూడా సంవత్సరం గడుస్తున్నప్పటికీ కూడా నేటికీ గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందదన్నారు. దీంతో గొల్ల కురుమలు వేలాది రూపాయలు నష్టపోవాల్సి వస్తుందన్నారు. 50 సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జీఎంపీఎస్ మండల అధ్యక్షుడిగా మల్లయ్య యాదవ్ ఎన్నిక

జీఎంపీఎస్ మండల నూతన అధ్యక్షుడిగా వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన కేశబోయిన మల్లయ్య యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా రాసాల సమ్మయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షుడిగా కందుల శ్రీశైలం యాదవ్, పాక అనిల్ కుమార్‌యాదవ్, ప్రధానకార్యదర్శి కందుల బుచ్చన్నయాదవ్, కోశాధికారి కుమ్మరి రామ్మూర్తియాదవ్, ముఖ్య సలహాదారులుగా కసరబోయిన కుమారస్వామి, కూకట్ల వీరన్న, ఎరసాని రామ్మూర్తి, ఆవుల మహేష్, భారీ విక్రమ్, సలహాదారులుగా నిమ్మల వీరన్న, ఊడుగుల రమేష్, పల్లె కొమురయ్య, ఉడుత వెంకన్న, నక్కలబోయిన రవిలు ఎన్నికయ్యారు.

మహిళా రైతు పొదుపు సంఘాలను బలోపేతం చేయాలి

ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్



నవతెలంగాణ-మరిపెడ

మహిళ, రైతు పొదుపు సంఘాలను బలోపేతం చేయాలని ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలోని ప్రగతి సేవాసమితి మండల కార్యాలయంలో మహిళ,రైతు పొదుపు సంఘాల ఏర్పాటు పై మండల కో-ఆర్డినేటర్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్దల జాన్ పాల్గొని మాట్లాడుతూ మహిళలు, రైతులు పొదుపులతోపాటు పిల్లల చదువుల పైన దృష్టి సాధించే విధంగా కో-ఆర్డినేటర్‌లు అవగహన కల్పించాలని సూచించారు. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు పొదుపు చేసుకొవాలని, మనిషి మనుగడ కోసం ఆర్థిక అక్షరాస్యత సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవాసమితి మరిపెడ మడల కో-ఆర్డినేటర్ ఐనాల పరశురాములు, నెల్లికుదురు మండల కో-ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న, మరిపెడ (బంగ్లా) కో-ఆర్డినేటర్ జిన్న లచ్చయ్య, చిన్నగూడూరు మండల కో-ఆర్డినేటర్ ఆలేటి వంశీ, అబ్బాయిపాలెం కో-ఆర్డినేటర్ జినక సువార్త, మహబూబాబాద్ మండల కో-ఆర్డినేటర్ పసునూరి యాకన్న, తొర్రూరు మండల కో-ఆర్డినేటర్ ఇండ్ల వెంకటేశ్వర్లు, కేసముద్రం మండల కో-ఆర్డినేటర్ వల్లందాస్ రవి, ఇనుగుర్తి మండల కో-ఆర్డినేటర్ కమటం హైమవతి, కో-ఆర్డినేటర్‌లు భాషిపంగు వీరబాబు, పత్తిపాక రమేష్, దాట్ల వీరన్న సోమారపు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రైతే రాజు రైతు పండుగను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-గార్ల:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న ప్రజా విజయోత్సవాలలో భాగంగా రైతే రాజు రైతు పండుగలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, సంఘం సీఈవో సింగు వెంకటేశ్వర్లు కోరారు. ప్రజా విజయోత్సవాలలో భాగంగా రైతే రాజు-రైతు పండుగ కార్యక్రమాల బ్యానర్ ను స్థానిక పీఏసీఎస్ కార్యాలయం లో శనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సొసైటీ ద్వారా రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందించామని, రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరలతో కొనుగోలు చేసి బోనస్ చెల్లిస్తున్నట్లు చెప్పారు. రైతులకు రైతు భరోసా, రైతు భీమా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతులు, సిబ్బంది ఉన్నారు.

కల్వాల మోడల్ స్కూల్ తనిఖీ..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసంద్రం మండల కేంద్రంలోని కల్వాల గ్రామంలో మోడల్ స్కూల్‌ను కేసముద్రం విద్యాధికారి(ఎంఈఓ) కాలేరు యాదగిరి, తహసిల్దార్ ఎం.ఎర్రయ్యలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, మెనూ, బియ్యం, మధ్యాహ్న భోజన పదార్థాల శుభ్రతపై, వంట వారికి, ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు అందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం.. దైన్యం.. !

కొనుగోలు సెంటర్ లేక రైతుల ఇబ్బందులు..



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

ధాన్యం కొనుగోలు కేంద్రం లేక ప్రారంభం కాక కంటాయపాలెం గ్రామ రైతులు అవస్థలు వర్ణనాతీతం. కొనుగోలు సెంటర్ లేక రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేట్ దళారులకు తెగనమ్ముకుంటున్నారు. తొర్రూర్ మండలంలోని గ్రామాల్లో రైతులకు వింత పరిస్థితి ఎదురయింది. గ్రామంలో దాదాపు 200 మంది రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు సెంటర్ లేక అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఐకేపీ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుండి కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేసి ప్రభుత్వం దాన్యం కొనుగోలు చేసేది కానీ ఈ సంవత్సరం కొనుగోలు సెంటర్‌ను ప్రారంభించక పోవడంతో రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేటు దళారులకు అమ్ముకుంటున్నారు. కొంతమంది రైతులు పక్క గ్రామాలైన మడిపల్లి, గుర్తూరు, తొర్రూరు తదితర కొనుగోలు సెంటర్లకు తరలిస్తున్నారు. తరలించిన ధాన్యాన్ని అమ్ముకోలేక పక్క గ్రామ రైతుల పట్టా పాస్‌పుస్తకాలు, అకౌంట్‌లు అడిగి ధాన్యాన్ని అమ్ముకునే పరిస్థితి నెలకొంది. కొన్ని మండలాల్లో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసినప్పటికీ తొర్రూర్ మండలంలో ఒక్కటి కూడా ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. గ్రామానికి చెందిన మాడగాని శ్రీను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌కు మేయిల్ ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు నామమాత్రంగా విచారణ చేసి చేతులెత్తేశారు. దీంతో రైతులు చేసేది ఏమీ లేక తమ ధాన్యాన్ని పక్క గ్రామాలకు తరలించి అమ్ముకుంటున్నారు. దీంతో ప్రభుత్వం అందించే క్వింటాకు రూ.500 బోనస్‌ను పొందలేకపోతున్నారు. దీనిపై గ్రామంలో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందులు

ఎండీ.యాకూబ్, కంఠాయపాలెం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి



అధికారుల నిర్లక్ష్యం పాలకుల పట్టింపు లేకపోవడంతో కంఠాయిపాలెం గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకుంటున్న పరిస్థితి. గ్రామంలో మండలంలో అన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 15 రోజులు అవుతున్నా కంఠాయపాలెం గ్రామంలో ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరం. కొనుగోలు సెంటర్ ప్రారంభమవుతుందని, చాలామంది రైతులు పాత కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పోసుకొని ఎదురుచూస్తున్నారు. గత రెండు రోజుల నుండి వర్షం పడుతుందని, ఆకాశం మబ్బులు ఏర్పడడంతో ధాన్యంపై టార్పాలిన్లు ఏర్పాటు చేసుకొని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు, ఎమ్మెల్యే స్పందించి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వం అందించే రూ.500 బోనస్‌ను రైతులకు అందే విధంగా చూడాలి.

ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా వేణుమాధవ్ ఎన్నిక



నవతెలంగాణ-పెద్దవంగర:

మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పెద్దవంగర ఎంపీడీవో వేణుమాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నూతన కమిటీ ఎన్నికకు, ఎన్నికల అధికారిగా జెడ్పీ డిప్యూటీ సీఈవో నర్మద, ఎన్నికల పరిశీలకులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ధన్‌సింగ్‌ల సమక్షంలో ఎన్నికల ప్రక్రియ చేపట్టారు. అనంతరం తీర్మానం ప్రతిని జెడ్పీ సీఈవో పురుషోత్తంకు అందజేశారు. ఈసందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధిలో మహబూబాబాద్ జిల్లాను అగ్రభాగాన నిలిపేందుకు తామంతా కలిసి సమన్వయంతో పని చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అధికారులు వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రభుత్వ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి తమ శాయశక్తులా కృషి చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

పెద్దవంగర ఎంపీడీవో వేణుమాధవ్‌కుకు సన్మానం



నవతెలంగాణ-పెద్దవంగర:

మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పెద్దవంగర ఎంపీడీవో వేణుమాధవ్ ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వేణుమాధవ్‌ను ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బోనగిరి లింగమూర్తి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంకెపల్లి రవీందర్‌రెడ్డిలు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దవంగర మండలాన్ని అభివద్ధిలో జిల్లాలోనే అగ్రభాగాన నిలపాలని ఎంపీడీవోను కోరారు.

ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇండ్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కేసముద్రం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద అమరులకు నివాళులర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరిని ప్రభుత్వం తరపున స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి సత్కరించాలని, తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, రూ.10 లక్షల పరిహారం అందించి ఆదుకోవాలని, ప్రభుత్వం ద్వారా గుర్తించిన ఉద్యమకారులకు మండల కేంద్రంలో 250 చదరపు గజాల నివాస స్థలం కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని, నెలకు రూ.25 వేలు రూపాయలు పెన్షన్ అందించాలని, అర్హత గల ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఉద్యమకారులందరికీ ప్రభుత్వ ధ్రువీకరణ పత్రం, గుర్తింపు కార్డులు అందించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం కార్య నిర్వాహక అధ్యక్షులు మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, కోశాధికారి దామరకొండ ప్రవీణ్ కుమార్, విద్యార్థి, యువజన జేఏసీ పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, చిట్యాల వీరన్న వేల్పుల రేవంత్, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల కొమురయ్య, జనిగల పరమేశ్వర్, వంగాల అశోక్, బర్ల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



రైతులను వణికిస్తున్న ఫెయింజల్ తుఫాన్

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఫెయిమ్జల్ తుఫాన్ ప్రభావం మండలంలో రైతులను వణికిస్తోంది. మండలంలో శనివారం చిదురు మొదురు చినుకులు కురుస్తుండడంతో రైతులు బెంబేలెత్తిపోయారు. కోసిన ధాన్యం ఆరబోసి కొందరు కాంటాలు వేసి బస్తాలలో నిలువ చేసి కొందరు ఇంకా కోయవలసిన పరిస్థితుల్లో పలువురు రైతులు ఉన్నారు. వాతావరణం మేఘావృతమై చల్లటి గాలులు వీస్తుండడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. తుఫాన్ ప్రభావంగా ఎక్కడ భారీ వర్షాలు పడతాయోనన్న భయం రైతులను వెంటాడుతోంది. ధాన్యం రాశుల మీద టార్పాలిన కప్పిన రైతులు గాలి వస్తే ఎక్కడ లేచిపోతాయోనన్న ధాన్యం ఎక్కడ తడిచిపోతుందోనన్న భయంతో కాలం వెళ్లదీస్తున్నారు. ధాన్యం రాసులపై కప్పడానికి సబ్సిడీ టార్పాలిన్లు అందకపోవడంతో అద్దెకి తెచ్చి కప్పుతున్నారు.

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజం

ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

ఉద్యోగ విరమణ పొందిన ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-ములుగు



ములుగు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా పని చేసి ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్సై ఎం కర్ణరావును శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ శబరీష్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో 41ఏండ్లు సేవలందించి ఉద్యోగ విరమణ పొందడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో వీరితో పాటు డిఎస్పి రవీందర్, ములుగు సీఐ శంకర్, ములుగు ఎస్సై వెంకటేశ్వరరావు, ఎస్సై లక్ష్మారెడ్డి, సిబ్బంది, ఎస్సై కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విజయోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

డిసెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను అదేశించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు, ఆదివారం జరుగనున్న ప్రజా పాలన విజయోత్సవ వేడుక కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాలు విద్యుద్దీ కరణ తదితర అంశాలపై శనివారం ఐడీఓసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వేతర సంస్థలను విద్యుద్ధికరణ చేయాలని ఆదేశించారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రధాన కూడళ్లను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు సుభాష్ నగర్ కాలనీలోని, సింగరేణి కమ్యూనిటీ హాలులో తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో జరుగనున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. 1 నుండి. 9వ తేది వరకు ప్రతిరోజు ఒక్కో శాఖ ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ప్రతి రోజు చేసిన కార్యక్రమాలను డాక్యుమెంటేషన్ చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఆర్వో శ్రీనివాస్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మహా నైవేద్యం కోసం బియ్యం పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయానికి మహా నైవేద్యం కోసం పుట్ట పద్మ సంపత్ దంపతులు 50 కేజీల బియ్యాన్ని, అఖిల్ రైస్ దుకాణం, బుక్క విజయ శ్రీనివాస్ దంపతులు స్వామివారికి నిత్యం అర్చన కోసం కొబ్బరి కాయలను, యాంసాని రమాదేవి రాజన్న స్వామివారికి ధూప దీప నైవేద్యం కింద 25 కేజీలు బియ్యం ఆలయ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్‌కు అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

వంగపల్లివాని చెరువు ఆయకట్టు రైతులు

యాసంగి పంట సాగు చేయొద్దు

ఐబీ ఏఈ సమ్మారావు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్దారం వంగపల్లి వాణి చెరువు ఆయకట్టు రైతులు కేశవాపూర్ రైతులు యాసంగి పంట సాగు చేయవద్దని ఐబీ ఏఈ సమ్మారావు ఒక ప్రకటనలో తెలిపారు. రామప్ప చెరువు నుండి ఫీడర్ ఛానల్ పనులు జరుగుతున్న కారణంగా రైతులు వరి పంటలు వేయవద్దన్నారు. రామప్ప చెరువు నుండి గనప సముద్రం చెరువులోకి నీటిని మళ్లించేందుకు ఫీడర్ ఛానల్ పనులు ప్రారంభం అవుతున్నాయని తెలిపారు. 2025 క్రాప్ కు హాలిడే ప్రకటించాలని రైతులకు సూచించారు.

అంటరానితనాన్ని పారద్రోయాలి

తహసిల్దార్ సత్యనారాయణస్వామి

నవతెలంగాణ-గణపురం

అంటరానితనాన్ని పారద్రోయాలని తహసిల్దార్ సత్యనారాయణస్వామి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బుద్దారం గ్రామంలోని ఎస్సి కాలనీలో ఎంపీడీవో ఎల్ భాస్కర్ ఆధ్వ ర్యంలో పౌరహక్కుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామా ల్లో దళితులపై జరుగుతున్న దాడులు అంటరానితనాన్ని పార ద్రోసేందుకే గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు. కిడ్నాప్‌లు అరికట్టేందుకు ఈ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామన్నారు. ఈ సమావేశాల ద్వారా ప్రజలు చైతన్యవంతులై వారి హక్కులను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెండో ఎస్ఐ బాలునాయక్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఆశావర్కర్లు, అంగన్వాడీ, కార్యకర్తలు పాల్గొన్నారు



మల్హర్‌రావు : అంటరాని తనాన్ని పారద్రోలాలని మండల డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు.శనివారం మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా మానవులు అంతా సమానులని కులమత బేధాలు లేవని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆర్ఐ నరేశ్, పంచాయతీ కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

గీతకార్మికుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-రేగొండ

వృత్తిలో భాగంగా ప్రతినిత్యం తాటి చెట్లు ఎక్కి జీవనం సాగిస్తున్న గీత కార్మికుడు చిర్ర శేఖరయ్య శనివారం ఉదయం తాడిచెట్టు ఎక్కి దిగుతుండగా కాలుజారి పడిన సంఘటనలో కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన రంగయ్యపల్లెలో చోటు చేసుకుంది. తోటి గీత కార్మికుల కథనం ప్రకారం.. మండలంలోని రంగ య్యపల్లి గ్రామానికి చెందిన చిర్ర శేఖరయ్య గీత కార్మికుడు ఉదయం తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా మోకు, కాళ్ల గుయ్యి జారి పడ డంతో గీతా కార్మికుడు శేఖరయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన తోటి గీత కార్మికులు శేఖరయ్యను పరకాలలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. గీత వృత్తి చేసుకుంటేనే కుటుంబం సాగుతున్న నేపథ్యంలో తాటి చెట్టు ఎక్కి పడిన గీత కార్మికుని శేఖరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మికులు బండి సదయ్య, బండి మొగిలయ్య, చిర్ర రఘుపతి, బండి శ్రీనివాస్, సుధయ్య లు ఎక్సైజ్ అధికారులను వారు కోరారు.

కార్యకర్త కుటుంబానికి 'నాగుర్ల' పరామర్శ


నవతెలంగాణ-రేగొండ



మండలంలోని పోచంపల్లి గ్రామ సీనియర్ కార్యకర్త, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మడికంటి మహేందర్ శుక్రవారం గుండెపోటుతో చని పోగా వారి కుటుంబాన్ని శనివారం తెలంగాణ రాష్ట్ర మాజీ ఆగ్రోస్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు పరామర్శించారు.అనంతరం వారిపార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు హింగే మహేందర్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కొలెపాక బిక్షపతి, నాయకులు లెంకల శ్రీనివాస్‌రెడ్డి, జూపాక భాస్కర్, వంచనగిరి వీరేశం, గుర్రాల సుమన్ రెడ్డి, పత్తి బుచ్చిరెడ్డి, జూపాక శ్రీనివాస్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఫెయింజల్ తుఫాన్‌తో రైతుల్లో ఆందోళన

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఫెయిమ్జల్ తుఫాన్ ప్రభావం మండలంలో రైతులను వణికిస్తోంది. మండలంలో శనివారం చిదురు మొదురు చినుకులు కురుస్తుండడంతో రైతులు బెంబేలెత్తిపోయారు. వాతావరణం మేఘావృతమై చల్లటి గాలులు వీస్తుండడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. తుఫాన్ ప్రభావం వల్ల భారీ వర్షాలు పడతామేమోననే భయంతో రైతులు బిక్కుబిక్కుమంటున్నారు.

కోతలు లేని విద్యుత్ అందించడమే లక్ష్యం

రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-చిట్యాల

రైతులకు కోతలు లేని విద్యుత్ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు. శనివారం భూపాల పల్లి నియోజకవర్గం చిట్యాల మండలం నైన్‌పాక గ్రామంలో సుమారు రూ.110లక్షలతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అంతకుముందు ఒడితల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు అన్ని విధాలా ఆదుకుంటూ నాణ్యమైన కోతలు లేని విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. మండలంలోని మారుమూల గ్రామాల సైతం విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసి రైతుల కోసం నాణ్యమైన విద్యుత్ అందిస్తామని తెలిపారు. నైన్‌పాక సబ్‌స్టేషన్‌లో మొత్తం మూడు ఫీడర్లు(నైన్ పాక, చైన్‌పాక, వరికోల్‌పల్లి) ద్వారా నిరంతర విద్యుత్ సౌకర్యం అందనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమ్మడి శ్రీదేవి సత్యనారాయణ , మాజీ జెడ్పిటిసి ఓరం సమ్మయ్య, మాజీ సర్పంచ్ కామెడీ రత్నాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కిరాల మధు వంశీకష్ణ, విద్యుత్ అధికారులు చిట్యాల మండల కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

స్ట్రక్చర్ మీటింగ్‌లు నిర్వహించడంలో టీబీజీకెఎస్ విఫలం

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

సింగరేణివ్యాప్తంగా కార్మికుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, గత పది సంవత్సరాలుగా టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా ఉండి స్ట్రక్చర్ మీటింగ్‌లు నిర్వహించకుండా విఫలమయ్యారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజ్‌కుమార్ మాట్లాడారు. ఏఐటియుసి గుర్తింపు సంఘం గెలవడంతో అనేక పెండింగ్ కార్మిక సమస్యలకు స్ట్రక్చర్ మీటింగ్లో చర్చించడం జరిగిందని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా



నవంబర్ 28న జరిగిన స్ట్రక్చర్ మీటింగ్లో పది రకాల డిమాండ్లపై యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లామని, కార్మికులకు రావాల్సిన అలవెన్స్‌లు, ఈపీ ఆపరేటర్ సమస్యలు, డిస్మిస్ కార్మికులు, మారు పేర్లు వన్ టైం సెటిల్మెంట్ కోసం మెరిట్ స్కాలర్షిప్ గురించి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. భూపాలపల్లి ఏరియాలో కేటీకే ఓసి2 పైలట్ ప్రాజెక్టుగా ప్రవేశపెడతారని ఆ తర్వాత సింగరేణి వ్యాప్తంగా అమలు చేస్తారని అన్నారు. మెరిట్ స్కాలర్షిప్ ఇంతకుముందు రెండు వేల ర్యాంకు వరకే ఇచ్చేవారని ఇప్పుడు ఎనిమిది వేల ర్యాంకు వరకు ఇవ్వాలని కోరినట్టు తెలిపారు. సింగరేణి గుర్తింపు సంఘంగా గెలిచిన 11 నెలలోనే స్ట్రక్చర్ మీటింగ్ పెట్టిన ఘనత ఏఐటియూసిదేనని అన్నారు. కార్మికులకు గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన విధంగా అనేక హామీలను నెరవేర్చామని, కార్మిక సమస్యలను స్ట్రక్చర్ మీటింగ్లో చర్చించి అమలుపరిచే దిశగా యాజమాన్యంతో చర్చించడం జరిగిందని, ఏరియాల వారీగా యాజమాన్యం స్ట్రక్చర్ మీటింగులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, గంగసరపు శ్రీనివాస్, ఏఐటీయూసీ బ్రాంచ్ కమిటీ నాయకులు నూకల చంద్రమౌళి, ఫిట్ సెక్రెటరీ శ్రీనివాస్, హైమద్, సత్యనారాయణ, సదానందం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు బంద్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఫుడ్ ఫాయిజన్‌తో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియ మించాలని ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల జిల్లా కార్యదర్శిలు నేరెళ్ల జోసెఫ్ కుమ్మరి రాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్రంలో ఇప్పటి వరకు 942మంది అస్తవ్యస్తతతో హాస్పటల్లో



ఉన్నారని, చనిపోయిన విద్యార్థులకు సంబంధించి కనీసం పట్టించుకోని దుర్మార్గమైన పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజన్‌తో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కనీసం చదువుకోవడానికి తరగతి గదులు మరుగుదొడ్లు శు భ్రంగా లేవని, మధ్యాహ్న భోజనం ఆరు బయట చేయడంతో ఇబ్బందులకు గురవుతున్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దష్టి సాధించాలని వారు డిమాండ్ చేశారు.కొన్ని ప్రభుత్వ పాఠశాలలో కనీసం వంట వండడానికి వంట గదుల సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలు కళ్లెదుటే కనిపిస్తున్న పట్టించుకోని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థులకు అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తామని, హాస్టల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పి నమ్మించి విద్యార్థులను రేవంత్‌రెడ్డి మోసం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని దాంతోపాటు హాస్ప టల్లో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.లేనియెడల వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా ర్థులతో కలిసి ఆందోళన పోరాటాలు నిర్వహి స్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్ : ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని గర్ల్స్ హైస్కూల్ కమిటీ కార్యదర్శి చీకటి రామ్‌చరణ్ బంద్ సందర్భంగా మాట్లాడారు.

స్టాఫ్ నర్స్ అనుమానాస్పద మృతి

యోధ సూపర్ స్పెషాలిటీ ప్రైవేట్ హాస్పిటల్లో దారుణం

మృతదేహంతో కుటుంబ సభ్యుల ధర్నా

ఒంటిపై గాయాలు ఉన్నాయని తల్లి ఆరోపణ

మృతురాలి కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హాస్పిటల్ ముందు ఆందోళన

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రంలోని యోధ ప్రైవేట్ హాస్పిటల్‌లో దారుణం చోటుచేసు

కుంది. భూపాలపల్లి కృష్ణకాలానికి చెందిన అప్సర బీ (28) యోధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో స్టాఫ్ నర్స్‌గా విధులు నిర్వహిస్తుంది. శనివారం ఉదయం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మృతురాలి తల్లిదండ్రులు మదార్ సుల్తాన్‌బీ తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా వున్నాయి."మా కూతురు ఆస్పత్రి ప్రారంభం నుంచి ఇక్కడే పని చేస్తుంది. రోజుమాదిరిగా శుక్రవారం రాత్రి 8.30గంటలు విధులకు వచ్చింది. తెల్లవారు జామున ఆస్పత్రి సిబ్బంది ఇద్దరు మా ఇంటికి వచ్చి.. మీ కూతురుకు ఆరోగ్యం బాగాలేదని మమ్మల్ని తీసుకువచ్చారు. అప్పటికే మా కూతురు చలనం లేకుండాపడి ఉంది. ఇక్కడి నుంచి వరంగల్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే మృతి చెందినదని అక్కడి వైద్యులు తెలిపారు. మా కూతురు ఒంటిపై గాయాలు వున్నాయి. ఆస్పత్రిలో ఏదో జరగడంతోనే మృతి చెందినదని" వారు రోదిస్తూ తెలిపారు. మృతురాలికి కుమారుడు ఉన్నాడు.

మతదేహంతో కుటుంబ సభ్యుల ధర్నా

జిల్లా కేంద్రంలోని యోధ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్‌గా పని చేస్తున్న వివాహిత



అనుమానస్పందంగా శనివారం మృతి చెందింది. భూపాలపల్లి పట్టణంలోని టీటూక్వార్టర్స్‌కు చెందిన ఎస్కే అప్సర్‌బీ (28) గత కొన్నేళ్ల కిందట తన భర్తతో విడి పోయి తల్లిదండ్రులు వద్ద ఉంటోంది. జీవనోపాధి నిమిత్తం పట్టణంలోని బస్టాండ్ అదురుగా ఉన్న యోద ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా పని చేస్తోంది. తమ కూతురు మృతికి ఆసుపత్రి, వైద్యులు యాజమాన్యమే కారణమంటూ కుటుంబ సభ్యులు ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న భూ పాలపల్లి ఎస్సై సుధాకర్, తన సిబ్బంది ఆసుపత్రికి చేరుకున్నారు. పరిస్థితిని కుటుంబీకులను అడిగి తెలుసుకున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం చేయిస్తే నిజనిజాలు బయటకు వస్తాయని కుటుంబీసలకు సర్ది చెప్పారు. మృతదే హాన్ని పోస్టు మార్టం నిమిత్తం జిల్లా జనరల్ ఆస్పత్రికి తర లించారు. పోస్టుమార్టం నివేదిక రాగానే ఏం జరి గింది అనే నిజ నిజాలు బయటపడే అవకాశం ఉంది.

మృతురాలి కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి

యోధ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్కే అప్సర్‌బీ మృతికి యాజమన్యమే కారణమని ప్రజాసంఘాల నాయకులు ఆరో పించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అప్సర్‌బీ మృతి పట్ల కుటుంబీకులకు పలు అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు.24 గంటలు ఎమర్జెన్సీ సేవలు అంటూ బోర్డు పెట్టుకున్న ఆసుపత్రి యాజమాన్యం చికిత్స నిమిత్తం హనుమకొండకు



ఎందుకు తరలించారని ప్రశ్నించారు.స్టాఫ్ నర్స్ మృతి చెంది 24 గంటలు గడుస్తున్నా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. మతురాలి కుటుంబానికి 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించడంతోపాటు మీతురాలి కుమారుడికి చదువు బాధ్యతలు యాజమాన్యమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అత్కూరి శ్రీకాంత్, డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్, ఎమ్మార్పీఎస్ టీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేణికుంట్ల మహేష్, ప్రజా సంఘాల నాయకులు గడప శేఖర్, రజిని, కవిత, స్వర్ణ, శీలపాక హరీష్, జేరుపోతుల సనత్ లతో పాటు ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

ప్రజా సంఘాల నాయకులను పోలీస్ స్టేషన్ తరలింపు..

మృతురాల కుటుంబానికి న్యాయం చేయా లంటూ యోధ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ముందు నిరసన చేపట్టారు.విషయం తెలుసుకున్న భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు సుధాకర్, రమేష్, నాతోపాటు పోలీస్ సిబ్బందితో హాస్పటల్ చేరుకున్నారు. జరిగిన సంఘటన పై ఫిర్యాదు చేస్తే న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. లేదు. యాజమాన్యం ఇక్కడికి వచ్చి ఎక్స్గ్రేషియా ప్రకటించాలని బైఠాయించారు. దీంతో ఆగ్రహించిన పోలీసులు ప్రజాసంఘాల నాయకులను పోలీస్ వాహనాలలో స్టేషన్ కు తరలించారు.

ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్. అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలతో డిసెంబర్ 1నుండి 9వ తేదీ వరకు ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణపై గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవాలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన తేదీల్లో ప్రణాళికాబద్ధంగా వారి శాఖల ద్వారా కార్యక్రమాలను నిర్వహించి రోజువారీ నివేదికల డాక్యుమెంటరి సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ కాంతులతో అలంకరించాలని సూచించారు. డిసెంబర్ 1న తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సరంలో సాధించిన లక్ష్యాలపై విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక, ఉన్నత, ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిల్లో వకత్వా, వ్యాసరచన పోటీల, నిర్వహించాలని, అభివద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ పాల్గొన్నారు.

గుత్తి కోయలు ఆర్థికంగా ఎదగాలి

ఎస్సై టీవీఆర్ సూరి

నవతెలంగాణ-మంగపేట



ప్రభుత్వం కల్పిస్తున్న విద్య ఉద్యోగ అవకాశాలను సద్విని యోగం చేసుకొని గుత్తి కోయలు ఆర్థికంగా ఎదగాలని ఎస్సై టివిఆర్ సూరి అన్నారు. శని వారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో మండలంలోని పాలాయిగూడెం గుత్తికోయ కాలనీకి చెందిన 14కుటుంబాలకు నిత్యాసర వస్తువులను ఎస్ఐ సూరి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువు జీవితాలను మార్చే ఉన్నతమైన మార్గమని,గుత్తి కోయలు తమ పిల్లలను చదివించాలని సూచించారు. ఆర్థికంగా సామాజికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అనేక పథకాలను ఏర్పాటు చేసిందని ఎస్సై సూరి తెలిపారు.

మహిళాశక్తి ప్రోగ్రామ్‌ను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-వాజేడు



ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా వాజేడు మండలంలో పెరటి కోళ్ల పెంపకాన్ని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ లాంఛనంగా ప్రారంభించారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం లక్ష రూపాయల ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కింద అందిస్తుందని, మహిళాశక్తి ప్రోగ్రాంను వినియోగించుకొని మహిళలు లక్షాధికారి నుంచి కోటీశ్వరులు కావాలని ఆకాంక్షించారు. బ్యాంకు లింకేజీ ద్వారా నాలుగు కోట్ల 29లక్షల అప్పులు ఇవ్వడం జరిగిందని, మహిళా శక్తి గేదెల పెంపకం నిమిత్తం 30యూనిట్లు, పెరటి కోళ్ల పెంపకం కోసం 52 యూనిట్ల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ దుర్గ స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్ తాసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో విజయ సర్ఫ్ సిబ్బంది అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

విస్తృతంగా పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

మారుమూల ఏజెన్సీ గ్రామీణ అటవీ ప్రాంతాలలో శనివారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు ప్రత్యేక బలగాలతో మోహరించి విస్తతంగా తనిఖీలు చేపట్టారు. డిసెంబర్ 2 నుండి 8 వరకు మావోయిస్టుల వారోత్సవాలను తిప్పికొట్టేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు అటవి గ్రామాలు గుత్తి కోయ గూడాలపై నిఘ నూ మరింత పటిష్టం చేశారు. వాహన తనిఖీల్లో కొత్త వ్యక్తులు కనిపిస్తే వారి వివరాలు సేకరించి గుర్తింపు కార్డులు పరిశీలిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులను విచారించి వాహన పత్రాలు,డ్రైవింగ్ లైసెన్స్ తనిఖీ చేస్తున్నారు.కార్యక్రమంలో సివిల్ సి ఆర్ పి ఎఫ్ పోలీసులు పాల్గొన్నారు

ఆరు గ్యారంటీ పథకాలపై విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ములుగు (వెంకటాపూర్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6గ్యారంటీల పథకాల ప్రజల్లో చైతన్యం కల్పించడానికి ఈనెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి ఎండీ రహీముద్దీన్ కళా బృందం శనివారం వెంకటాపూర్ మండలంలోని జవహర్‌నగర్, మల్లయ్యపల్లి, నర్సాపూర్ గ్రామాల్లో కళాయాత్ర నిర్వహించారు. ఒక్కొక్క పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో చైతన్యం కల్పించారు. కార్యక్రమంలో రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్ రేలా విజయ్,బొడ కిషన్, అమ్మ పాట తిరుపతి ,గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.

అశ్రునయనాల మధ్య ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అంతిమయాత్ర

ఫారెస్ట్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పరామర్శ

నవతెలంగాణ-తాడ్వాయి



గుండెపోటుతో మృతి చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వజ్జ లక్ష్మీనర్సు అంత్యక్రియలు శనివారం ఆయన సొంత గ్రామం తాడ్వాయిలో నిర్వ హించారు. అంత్యక్రియలకు వేలాది మంది అటవీశాఖ ఉద్యో గులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, అభిమానులు, ఆదివాసి సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మృత దేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన మృతదేహాన్ని ఊరేగింపుగా స్మశానానికి తరలించారు. దారి పొడ వునా విద్యార్థులు, మహిళలు, గ్రామస్తులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీకి బడే నాగజ్యోతి పరామర్శ

నవతెలంగాణ-తాడ్వాయి



తాడ్వాయి మాజీ జెడ్పీటీసీ, సీనియర్ నాయకులు రామ సహాయం శ్రీనివాస్‌రెడ్డికి శని వారం అక స్మాత్తుగా గుండెపోటు రావ డంతో ములుగు రోడ్ (వరంగల్) అజారా హాస్పటల్‌లో అడ్మిటై వైద్యం పొందు తున్నారు. విషయం తెలుసు కున్న బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి శ్రీనివాస్‌రెడ్డిని పరామర్శించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

బాధిత కుటుంబానికి మందకృష్ణ మాదిగ పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన దూడపాక శ్రీనివాస్ గారి తాత దూడపాక లింగయ్య మతి చెందగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కీష్ణ మాదిగ శనివారం లింగయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మాదిగ, జిల్లాసీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, జిల్లా ప్రధానకార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ,మేకల రమేష్ మాదిగ, టేకుమట్ల మండల ఇంచార్జిలు రాం రాంచందర్ మాదిగ, రేణుకుంట్ల శంకర్ మాదిగ, చిట్యాల ఇంచార్జి నేరెళ్ల ఓదెలు మాదిగ, నాయకులు తాండ్ర దినేష్ మాదిగ, బొచ్చు తిరుపతి మాదిగ, మచ్చ శ్రీకాంత్ మాదిగ,సంగి రవి, పాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల పరిశీలన

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను శనివారం మండల ప్రత్యేక అధికారి తుల రవితో కలిసి ఎంపీడీవో బద్రు పరిశీలించారు. మండలంలోని రాజుపేట జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్‌లతో పాటు దేవనగరం ఎంపీపీఎస్ పాత బ్రాహ్మణపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలలను పరిశీలించినట్లు ఎంపీడీవో భద్రు తెలిపాడు. పాఠశాలల్లో బోధన జరుగుతున్న తీరు పాఠశాల పరిసరాలను పరిశీలించడంతో పాటు విద్యార్థులతో కలిసి తాము మధ్యాహ్న భోజనం చేసినట్లు ఆయన వెల్లడించారు. పాఠశాల పరిసరాలు ఉపాధ్యాయుల బోధన సంతప్తికరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాథ్స్ టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో గణితం ప్రతిభా పోటీలు భూపాలపల్లి జిల్లా గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు. మండ లంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ పాఠవాలు ప్రదర్శించారు.ఈ సంద`ర్భంగా మండల విద్యాధికారి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ మెదడుకు పదును పెట్టి ప్రతిభ పోటీలలో పాల్గొని జిల్లా, రాష్ట్రస్థాయి స్థాయిలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు వింధ్యారాణి, కవిత, నేరుపటి ఆనంద్, మామిడి ప్రకాష్, రవీందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు. పోటీల్లో వెలిశాల ఉన్నత పాఠశాల విద్యార్థి పి శివ, టేకుమట్ల ఉన్నత పాఠశాల విద్యార్థి కందికట్ల వైష్ణవి, వెంకట్రావ్‌పల్లి, రాఘవరెడ్డి కేజీబీవీ విద్యార్థులు రష్మిక, కీర్తన, వైష్ణవి ప్రతిభ కనబర్చగా ఎంఈవో వారిని అభినందించారు.



బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మదుకర్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో అనసూరి రాజేశ్వరి, తమ్మిశెట్టి వెంకట నారమ్మ,తమ్మిశెట్టి లక్ష్మయ్య ఇటివల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి అధైర్య పడొద్దు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ఓదార్చారు. అనంతరం మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి గోనే శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, బీఆర్ఎస్ నాయకులు రావుల మొగిలి, కామ బాపు, ఒజ్జల చంద్రాచారి, మధు సుధన్ రావు,రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుట్ర

కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు సంక్షేమ గురుకుల హాస్టళ్లలో ఫుడ్ పైజన్ చేస్తూ బీఆర్ఎఎస్ పార్టీ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భారీ కుట్రకు తెరలేపారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సాంఘీక సంక్షేమ హాస్టళ్ల సెక్రటరీగా ఉన్న సమయంలో హాస్టళ్లలో అప్పట్లో ఫుడ్ కాంట్రాక్టర్లను, వర్కర్లను నామినేటెడ్ పద్ధతిలో నియమించడం ఇప్పటికి వాళ్లే ఉండడం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వాళ్లతో టచ్‌లో ఉండడం వాళ్ళు ఇంకా ఆయనతో కాంటాక్ట్‌లో ఉన్నారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యకు ప్రాముఖ్యతనునిస్తూ సంక్షేమ హాస్టళ్లలో డైట్,కాస్మొటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచడంతో విద్యార్థుల్లో ప్రభుత్వం పట్ల, విధ్యాపట్ల విశ్వాసనియత బాగా పెరిగిందని, దీన్ని దెబ్బతీసి ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే విధంగా విద్యార్థుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఆర్ఎస్ భారీ కుట్రనే ఈ ఫుడ్ పైజన్ అన్నారు.ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆర్ఎస్‌ను ప్రజలు క్షమించరన్నారు. రెండ్రోజుల్లో ఫుడ్ పాయిజన్‌పై పూర్తి విచారణ చేపించి దోషులను కఠినంగా శిక్షించే పనిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరం

గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవింద్‌నాయక్

నవతెలంగాణ- ములుగు



గురుకులాల్లో చదివే విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా ఉందని, సీఎం దగ్గరే సంక్షేమ శాఖ ఉన్నా ఫలితం మాత్రం శూన్యమని, గురుకులాల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళనలు ప్రభుత్వాన్ని కి కనిపించడం లేదా అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోరిక గోవింద్‌నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గురుకులాల్లో చదివే విద్యార్థుల జీవితాలకు బంగారు భవిష్యత్ ఉండేదని, తల్లిదండ్రులు ఎంతో సంతోష పడేవారని, అటు చదువులో ఇటు ఆటల్లో క్రమశిక్షణలో కూడా ఎంతగానో విద్యార్థులకు ఉపయోగపడేవన్నారు. కానీ గురుకులాల్లో ఏ సమయంలో ఏ గురుకులంలో విద్యార్థులు అస్వస్తతకు గురవుతారో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి, లేనియెడల ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ గురుకులాల్లో స్వయంగా పర్యటించి విద్యార్థుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంతో పాటు ఎంపీడీవో కార్యాలయ ప్రహరీ గోడలకు మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజన ఐక్యవేదిక పేర వాల్‌పోస్టర్లు శనివారం వెలిశాయి. ఇటీవల వాజేడు మండలం పెనుగోలు గ్రామం లో పంచాయతీ కార్యదర్శి ఉయికె రమేష్ ను అతని సోదరుడు అర్జున్ లను మావోయిస్టులు గొడ్డలతో నరికి చంపిన ఫోటోలతో ఈ వాల్‌పోస్టర్లు ఉండడం గమనార్హం. అడవులలో తిరుగుతూ ఆదివాసులతో తమ అవసరాలను తీర్చుకుని తుదకు ఇన్ఫార్మర్లుగా ముద్రించి చంపడం ఎంతవరకు న్యాయమని మావోయిస్టులను ప్రశ్నించారు. మీ ఉనికి కోసం అమాయకుల జీవితాలను బలికావించడం ధర్మమా అంటూ మావోయిస్టు విధానాలను వాల్ పోస్టర్లలో ఖండించారు. ఇకపై ఆదివాసీలు మావోయిస్టులకు ఏ విధంగా సహకరించవద్దని పిలుపునిచ్చారు. కాగా గిరిజన ఐక్యవేదిక పేర వెలసిన వాల్ పోస్టర్లు మండలంలో కలకలం సష్టించాయి. గతంలో మావోయిస్టులు పలువురి విధానాలను ఖండిస్తూ ప్రశ్నిస్తూ వాల్పోస్టర్లు వేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కానీ అందుకు విరుద్ధంగా శనివారం మావోయిస్టు విధానాలను ప్రశ్నిస్తూ వాల్ పోస్టర్లు వెలవడం సంచలనంగా మారింది.



ఆర్ఎస్పీపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న

నవతెలంగాణ-ములుగు

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, దమ్ముంటే కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులు నిరూపించాలని బీఆర్ఎస్ ములుగు నియోజక వర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న సవాల్ విసిరారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల బాట అనగానే కాంగ్రెస్ మంత్రులు ఆర్ఎస్పీపై మతిస్థిమితం లేని మాటలు మాట్లాడం సరికాద న్నారు. ఈ కార్యకారమంలో గుండారపు రాజు, శ్రీనురెడ్డి, విక్రమ్‌యాదవ్, అన్నారపు నాగార్జున, శ్రీకాంత్, బాదావత్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మతుని కుటుంబానికి మాజీ జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని గిద్దేముత్తారం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ ఆక్సిడెంట్‌లో మృతి చెందిన సుద్ధపల్లి పవన్ కుటుంబ సభ్యులను శనివారం మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి పరామర్శించారు. ఆయన వెంట రాఘవపూర్ మాజీ సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పప్పుల విజయలక్ష్మి సంజీవయ్య, గ్రామస్తులు చేరాలు, శంకర్, రవి, మహేష్‌కుమార్, రాములు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్

కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, మలహర్‌రావు మండలాలకు 72 కల్యాణలక్ష్మి, 38 సీఎంఆర్ఎఫ్ చెక్కులు మొత్తం 110చెక్కులు మంజూరు కాగా ఆ చెక్కులను శనివారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యక్తిగత సహాయకులు ఆకుల చంద్ర శేఖర్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

ఫ్యాషన్ డే అండ్ కలర్స్ డే సెలబ్రేట్స్

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని వెలిశాల గ్రామంలో నవ చైతన్య పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయుల రామ్ మధు ఆధ్వర్యంలో శనివారం కలర్స్, ఫ్యాషన్స్ కార్యక్రమాన్ని పిల్లలచే ఘనంగా నిర్వహించారు. పిల్లలు వెరైటీ ఫ్యాషన్ డ్రెస్‌లతో కలర్స్‌తో స్కూల్లో కలర్ ఫుల్ డేగా కనిపించిందని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పత్తిపాకలో పౌర హక్కుల దినోత్సవం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలోని దళిత కాలనీలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ హక్కులను కాలనీ వాసులకు తెలియజేసి అవగాహన కల్పించారు. ఏ సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తీసుకొని వస్తే తక్షణమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ కాలువలు సరిగా లేవని, వీధిలైట్లు వెలగక ఇబ్బందులు పడుతున్నామని, గ్రామంలో బెల్ట్ షాపులు ఎక్కువగా ఉండటంతో యువత మద్యానికి బానిసై చిన్న వయసులోనే యువకులు మరణిస్తున్నారని కాలనీవాసులు తెలియజేశారు. నాటు సారానునిర్మూలించి, బెల్ట్ షాపులను బంద్ చేసి వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ప్రమోద్ కుమార్ తెలిపారు. డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని, వీధిలైట్లను తక్షణమే ఏర్పాటు చేయిస్తామని ఎంపీడీవో ఫణిచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బిక్షపతి, ఎమ్మార్వై రమేష్ ఖన్నా, ఆర్ఐ రమేష్, కార్యాలయ సిబ్బంది సత్యం, నాగరాజు, శంకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న మాజీ పార్లమెంట్ సభ్యుడు చాడ సురేష్ రెడ్డి కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు ఈగ మల్లేశం కుటుంబ సభ్యులు వీరు దేవాలయం నందు శ్రీ స్వామివారి కల్యాణం నిర్వహించారు. స్వామివారికి అభిషేకం పూజలు చేశారు. అనంతరం దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు శ్రీ స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదం అందజేశారు. వీరు దేవాలయ ఆవరణలో రెండు కాటేజీలు 15 లక్షలతో మాజీ పార్లమెంట్ సభ్యులు చాడ సురేష్ రెడ్డి, 15 లక్షలు ఈగ మల్లేశం వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిర్మించి ఇస్తామని దేవాలయ కార్యనిర్వహణాధికారికి తెలిపారు. శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న కాకతీయ పట్టణాభివద్ధి సంస్థకూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి కుటుంబ సభ్యులు. వీరిని దేవాలయ కార్యనిర్వణాధికారి అద్దంకి నాగేశ్వరరావు ఈ స్వామివారి శేష వస్త్రం, ప్రసాదము అందచేశారు. వీరు దేవాలయంలో గతంలో నిర్మాణ దశలో ఆగిపోయిన కళ్యాణ మండపం, డార్మెటరీ హాల్ నిర్మాణం పూర్తి చేయుటకు నిధులు మంజూరు చేయించవలసినదిగా కోరినందున, వారు నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. సంబంధించిన ఫైల్ తీసుకొని కూడా కార్యాలయంకు రమ్మన్నారు.

నేడు మాలల సింహగర్జనను జయప్రదం చేయండి



నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రపంచానికే అన్ని రంగాలలో దిక్సూచి అయినటువంటి భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకునే అధికారం ఏ న్యాయ వ్యవస్థకు లేదని మాల మహానాడు జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల్ నరసయ్య అన్నారు. శనివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నేడు హైదరాబాదులో జరగబోయే మాలల సింహ గర్జన గోడ పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనాభాలో 30 లక్షలు ఉన్న మాల మాల ఉపకులాలపై జరుగుతున్న విష ప్రచారంపై నిజం తెలపడానికే ఈ సింహగర్జన ఉద్దేశం అన్నారు. రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని మేధావులు. విద్యార్థి సంఘాలు. రాజకీయ పార్టీలు. ప్రజా సంఘాలు. ప్రజా ప్రతినిధులు మాలలకు అండగా ఉండాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాల మహానాడు బచ్చన్నపేట మండల కన్వీనర్ తమ్మడి మహేందర్. నర్సింగ శివకుమార్. మల్యాల సురేష్. తమ్మడి ఆంజనేయులు. బొడ్డు కరుణాకర్. బొడ్డు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రభుత్వ బడుల్లో సమస్యల్ని పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రఘునాథపల్లి మండల కార్యదర్శి పొదల లవకుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం మండల కేంద్రంలో వివిధ గ్రామాల ప్రభుత్వ బడులల్లో బంధు నిర్వహించారు. ఈ సందర్భంగా లవ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని ఎందరో పేద కుటుంబాలు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ విద్యనే ఆధారం చేసుకుని సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు చేర్పిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ వ్యవస్థ పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని చెబుతూనే క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు తీసుకుపోవడం శోచనీయం అన్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం వలన ఈ తీరుగా ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనం పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖకు మంత్రిని ఏర్పాటు చేసి ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించి ప్రభుత్వ బిడ్డల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగని సదుపాయాలు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలు ఏకమై ఉవ్వెత్తున్న ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుకూరి వంశీ తేజ, మండల నాయకులు గొడుగు రమేష్, అక్షిత్, మనీత్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నేడు 8,9,10 విద్యార్థులకు అన్ని మండల కేంద్రాల్లో ఎంఈఓల ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాల పైన వ్యాసరచన పోటీలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ వద్ద నుంచి జిల్లా సమీకత కలెక్టర్ కార్యాలయం వరకు ఉదయం 7 గంటలకు 2కే రన్ ను నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ 2కే రన్ లో అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, ఈ ప్రజా విజయోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు.

బీఆర్ఎస్‌పై ఎదురు దాడి చేయడం సరికాదు : గండ్ర

నవతెలంగాణ-శాయంపేట



రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలో జరుగుతున్న అంశాలను బిఆర్ఎస్ లేవనెత్తితే ఎదురుదాడి చేయడం సరికాదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాలను శనివారం మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్, విద్యార్థులు అటెండెన్స్ రిజిస్టర్‌లను పరిశీలించారు. టాయిలెట్స్, వంటశాలను పరిశీలించి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఏ సమస్య వచ్చినా తనకు సమాచారం ఇవ్వాలని తన ఫోన్ నెంబర్ అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, నాయకులు కర్ర ఆదిరెడ్డి, మోహన్, కరణ్ బాబు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై స్పందించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత

- ఎన్‌హెచ్ఆర్‌సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రజా సమస్యలపై స్పందించడం అనేది ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని బాధ్యతగల భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ అవినీతి అక్రమాలను ప్రశ్నించాలని ఎస్‌హెచ్ఆర్‌సి నేషనల్ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపునిచ్చారు. హనుమకొండ పట్టణంలో జరిగిన గ్రేటర్ వరంగల్ ఎస్‌హెచ్ఆర్‌సి ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోటరాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాకమిటీల నిర్మాణం చేశామని త్వరలో కార్యచరణ ప్రకటించబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి జిల్లా కమిటీ నిర్మాణంలో మేధావులు విద్యావంతులు ఎందరో మహానుభావులు సహకరించారని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలో స్వల్ప మార్పులు చేసి నియామకాలు అందించారు. గ్రేటర్ వరంగల్ అధ్యక్షులుగా ఉచ్చత శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా, వరంగల్, హనుమకొండ జిల్లాల ఎన్నికల ఇన్చార్జిగా కోమాండ్ల శ్రీనివాస్, అధికార ప్రతినిధిగా కోల మానస, హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షులుగా వినంపెల్లి నాగేష్ ప్రధాన కార్యదర్శిగా భీమిలి అరుణ,తదితరులకు నియామక పత్రాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోరపూడి భాస్కరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాక శ్రీనివాస్ యాదవ్, బేతు శ్రీనివాస్, గ్రేటర్ వరంగల్ ఉపాధ్యక్షులు భానోత్ నెహ్రూ నాయక్, గూడూరు నరేందర్, సంయుక్త కార్యదర్శి వేల్పుల మణెమ్మ, వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవికిరణ్, జిల్లా ప్రధానకార్యదర్శి సంగెం రమేష్, సంయుక్త కార్యదర్శి కనుకుంట్ల రమ్యశ్రీ, అధికార ప్రతినిధి జరుపుల ప్రవీణ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు నరిగె ఓదెలు, హన్మకొండ మండల అధ్యక్షులు వంగాల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గురజాడ అప్పారావు 109వ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని ఎలుగెత్తి చాటిన తెలుగు వైతాళికుడు గురజాడ అప్పారావు 109వ వర్ధంతి నీ శనివారం హనుమకొండ హంటర్ రోడ్డున్యూ శాయంపేట సుజిత్ నగర్‌లోని బస్తిబడి ఆదివాసి సంచార జాతి కుటుంబీకుల మధ్యన జరుపుకోవాలని విద్యా వికాస ప్రేరణఫౌండేషన్ ఇంకా తెలంగాణ నేత్ర శరీర దాతల సంఘం సంబంధించిన సంస్థలు సంయుక్తం గా దీన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రిటైర్డ్ ఉపాధ్యాయులు కొండ్రెడ్డి మల్లారెడ్డి తెలుగు గురజాడ అప్పారావు చేసిన త్యాగాలు తెలుగుభాషా భివృద్ధికి ప్రపంచంలో తెలుగు భాష గొప్పతనాన్ని ప్రచారం చేయుటలో వారు చేసిన త్యాగాన్ని చరిత్రను ఈ ఈనాటి తరం అర్థం చేసుకోవాలని వారి తెలియజేశారు.

తెలుగు వాడుక భాషను కన్యాశుల్కం లాంటి నాటికలో ప్రయోగం ద్వారా నిరూపించి ప్రపంచ ప్రజలు ఆచారాలు వ్యవహారాలు ఆ సామాజిక విలువలను మహిళా శక్తి గొప్పతనాన్ని మొదలగు అంశాలను వారినాటకాల ద్వారా వినూత్నమైన పద్ధతిలో ఆనాడు నూట యాభై సంవత్సరాల క్రితమేబాల్య వివాహాలు సాంఘిక దురాచారాలు ప్రపంచానికి తెలుగు గొప్పతనాన్ని చాటినటువంటి విషయాలన్నీ కూడా వారు ఈ సంచార జాతి ప్రజలకు బాల్య వివాహాలు సాంఘిక దురాచారాలు తెలియజేయడమైనది భవిష్యత్ తరాలు మన భాషను సంస్కరించుకొని మన భాష నైపుణ్యాలను పెంచుకొని ఆ భాషా ప్రాధాన్యాలు తను కూడా చాటుకోవాలని మహనీయుల త్యాగాలను మరిచిపోకుండా వారి స్ఫూర్తిని ఉపయోగించుకొని భవిష్యత్ తరాలు అభివృద్ధి కావాలని తెలిపారు.

ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఉపేందర్ రెడ్డి శ్రీలత రెడ్డి కార్యక్రమంలో పాల్గొని తదనంతరము సంచారజాతి ప్రజలకు పిల్లలకు మహిళలకు అందరికి కూడా పండ్లు ఫలహారాలు పంపిణీ చేయడం అయినది ఈ ఆ నిరంతరంగా సాగుతున్నాయి సంచార జాతి చైతన్య కార్యక్రమంలో సామాజికవేత్తలందరూ భవిష్యత్తులో పాల్గొనాలని తెలిపారు.

భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

- తెలంగాణ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక
- ఘనంగా ప్రారంభమైన ఐఏఎల్ రాష్ట్ర మహాసభలు



నవతెలంగాణ-నయీంనగర్

భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత పటిష్టమైనదని, రాజ్యాంగ పరిరక్షణ అందరి సమిష్టి బాధ్యత అని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక అన్నారు. శనివారం హనుమకొండలోని స్థానిక కాకతీయ హరిత హెూటల్ లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) రాష్ట్ర రెండవ మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తొలుత మహాసభల ప్రాంగణంలో ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షులు పొట్ల మాధవరావు ఐఏఎల్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ప్రారంభమైన రాష్ట్ర మహాసభలకు ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా తెలంగాణ హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక హాజరయ్యారు. ఈ సందర్భంగా 'భారత రాజ్యాంగం ఉద్దేశాలు' అనే అంశంపై జస్టిస్ నగేష్ భీమపాక మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, త్యాగాల ఫలితంగా మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సిద్ధించాయని, ఎంతో మంది మహానుభావులు దేశాన్ని, రాజ్యాంగాన్ని ముందుకు నడిపించారని అన్నారు. మన దేశ రాజ్యాంగం 75 ఏళ్లు గడిచినా పటిష్టంగా ఉందని, సాంఘిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం లక్ష్యాలుగా నమ్మకం, విశ్వాసం, వ్యక్తి స్వేచ్ఛ మన రాజ్యాంగం గొప్పతనం అన్నారు. రాజ్యాంగం అమలులో కొన్ని వైఫల్యాలు ఉన్నప్పటికీ మెజారిటీ ప్రజల హక్కులను కాపాడుతున్నదన్నారు. రాజ్యాంగం పీఠికలో ఉన్న లక్ష్యాలను అమలు, అందరికీ సమాన హక్కులు అందించడంలో సమస్యలను అధిగమిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగంలో అంతర్లీనంగా ఉన్న అనేక హక్కులు, విశ్వాసాలను గుర్తించనపుడే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వాటి పరిరక్షణలో న్యాయవాదులు ముందంజలో ఉండాలన్నారు. అలాగే దేశ పౌరులుగా మనం హక్కులతో పాటు మన బాధ్యతలను కూడా గుర్తెరగాలని సూచించారు. సోషల్ మీడియా వచ్చిన తరువాత ఏ వ్యక్తి వ్యక్తిగత జీవితం తన చేతిలో లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరు ఎవరి గురించి ఏదైనా మాట్లాడవచ్చుననే స్థాయికి భావ ప్రకటన స్వేచ్ఛ చేరుకుందన్నారు. ప్రజలు తమ హక్కులనే గుర్తిస్తున్నారు కాని, బాధ్యతలను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వారు ఏమిచ్చారోనని ఆలోచించకుండా దేశం తనకేం ఇచ్చిందని ఆశిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో రాజ్యాంగం పరిరక్షణకు, ప్రజల హక్కుల రక్షణ కొరకు న్యాయవాదులు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. మహాసభలలో తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ. నరసింహ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఐఏఎల్ ప్రతిష్టాత్మక సంస్థ అని, ఎంతోమంది పోరాటాల ఫలితంగా ఏర్పడిందని, ఈ మహాసభలలో న్యాయవాదుల సమస్యల పై చర్చించి తమ దష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి రాష్ట్ర బార్ కౌన్సిల్ కషి చేస్తుందని అన్నారు ఈ సందర్భంగా ఇండియన్ లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ మహాసభలలో సౌహార్ద సందేశం ఇస్తూ న్యాయవాదుల సమస్యల పై రానున్న రోజుల్లో కలిసి ముందుకు సాగుతామన్నారు.

ఈ మహాసభల్లో ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి సిహెచ్ మురళీధర, రాష్ట్ర అధ్యక్షులు పొట్ల మాధవరావు, రిసెప్షన్ కమిటీ చైర్మన్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్దన్, ఐఏఎల్ నాయకులు, న్యాయవాదులు ఏవి. క్రిష్ణారావు, బొమ్మ గాని శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి బీమనాథ్ శ్రీనివాస్, ఐయిప్సో జాతీయ కార్యదర్శి కేవిఎల్, హనుమకొండ, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. రమేష్ బాబు, జీవన్ గౌడ్, ఐఏఎల్ నాయకులు ఎం. ఆది రెడ్డి, జయ శ్రీనివాస్, ఓరుగంటి శేషగిరిరావు, మాధవరావు, లతీఫ్, రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాసభలలో ఇటీవల ఏబీఈ పరీక్షలలో ముందంజలో నిలిచిన ఐదుగురిని జస్టిస్ నగేష్ బీమపాక శాలువాతో సత్కరించి క్రిమినల్ లా పుస్తకాలను అందజేశారు.

కాంగ్రెస్ హయాంలో పెరిగిన మెస్ చార్జీలు

పండ్లు కూరగాయలు రోజురోజుకు తెప్పించుకోవాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

పండ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ పై కలెక్టర్కు ఫిర్యాదు





నవతెలంగాణ-శాయంపేట

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గురుకుల పాఠశాల విద్యార్థులకు 40% మెస్ చార్జీలు పెంచాడని, విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని గోవిందాపూర్ శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి కూరగాయలను, వంటశాలను, స్టోర్ రూమ్ ను సందర్శించి పరిశీలించారు. కూరగాయలు రోజువారీగా తెప్పించుకోవాలని, రెండు మూడు రోజులకొక్కసారి తీసుకొని వస్తే కుళ్ళిపోతాయని స్పెషల్ ఆఫీసర్ మాధవికి సూచించారు. సంత్రా పండ్లు కుళ్ళి పోయి ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సంబంధిత కాంట్రాక్టర్ పై జిల్లా కలెక్టర్కు ఫోన్లో ఫిర్యాదు చేశారు. విద్యాశాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి తో ఫోన్లో మాట్లాడారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలోని 8700 మంది గురుకుల విద్యార్థులకు సొంత ఖర్చులతో బెడ్ షీట్ లు అందజేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్న తన దష్టికి తీసుకొని వస్తే సమస్యను పరిష్కరిస్తానని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. విద్యార్థులు బెడ్స్ కావాలని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. సిఆర్టి లో తమకు పే స్కేల్ మంజూరు చేయించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి తరగతి గదులను, వంటశాలను సందర్శించి పరిశీలించారు. ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాలను సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం పాఠశాలలో బడి నిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లు రజని, రేవతి, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, నిమ్మల రమేష్, మారపల్లి కట్టయ్య, కుక్కల బిక్షపతి, చింతల రవిపాల్, సాదు నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో సంతోషం

నవతెలంగాణ-హసన్‌పర్తి

సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలోని కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్ళల్లో సంతోషం కనబడుతుందని హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు.శనివారం హసన్ పర్తి మండలంలోని భీమారం రైతు వేదికలో రైతులు సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, పెగడపల్లి సొసైటీ చైర్మన్ చల్ల గోపాల్ రెడ్డి, వట్టే శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు జాడి రాజీవ్ గాంధీ, గౌరీ రాజిరెడ్డి, పల్లె దయాకర్, నాయకులు బుర్ర సారంగపాణి , కనపర్తి కిరణ్,రేణిగుంట్ల అశోక్,వీసం సురేందర్ రెడ్డి,ఎర్ర ప్రకాష్, బొద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,వీరబోయిన తిరుపతి, రవి,చంటి రెడ్డి,కుమార్ , గోవర్ధన్ ,బుచ్చిరెడ్డి,పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

రైతుపండగ వీసీలో రైతుల భాగస్వామ్యం



నవతెలంగాణ-దామెర

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు పండుగ సందర్భంగా రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగాఅమలు చేస్తూ రైతులకు రుణమాఫీ, సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ త్వరలో రైతు భరోసా వంటి పథకాలను అమలు చేస్తూ రైతు సంక్షేమ ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబ్ నగర్ లో రైతు పండుగ దినోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డి రైతు పండుగ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ లో వీక్షించడానికి దామెర రైతులు రైతు వేదికలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాకేష్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిక్షపతి, పోషాలు, కట్టయ్య లింగయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూడు రోజుల రైతు పండుగలో భాగంగా శనివారం నీరు కుళ్ళ లోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతు పండుగ సీఎం కార్యక్రమాన్ని లైవ్ ప్రోగ్రాం నిర్వహించారు. మహబూబ్నగర్లో జరిగే రైతు పండగ ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొని రైతుల ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రసంగ కార్యక్రమాన్ని రైతులు , వ్యవసాయ అధికారులు , కాంగ్రెస్ నాయకులు వీడియో లైవ్ ద్వారా తిలకించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తుందని పేర్కొన్నారు. రైతులకు సన్న రకం ధాన్యానికి బోనస్ రూ.500 వారి ఖాతాలో వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మండల అధికార ప్రతినిధి ఎంఏ గఫూర్, స్థానిక కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఎగితే లింగన్న, కుమారస్వామి, సొసైటీ డైరెక్టర్ ఉడుత రాజేందర్, శంకర్ సత్యనారాయణ రావు, మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాస్, ఏఈవోలు సాధన, సౌమ్య , ప్రవలిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

దశ్య-శ్రవణం ద్వారా రైతు పండుగ వీక్షణం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు పండుగను శనివారం జనగామ మండలం గానుగుపహాడ్ రైతు వేదికలో ఏర్పాట్లు చేసిన దశ్య – శ్రవణం ద్వారా రైతులు వీక్షించారు పాలమూరు జిల్లాలో నిర్వహించిన రైతు పండుగలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు చేసిన ప్రసంగాన్ని ఆలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, డైరెక్టర్ నామాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రామారావు నాయక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జ్ఞాపకార్థం బస్టాండ్ నిర్మాణానికి శంకు స్థాపన



నవతెలంగాణ బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలోని కేసిడిపల్లి గ్రామంలో తన తండ్రి జ్ఞాపకార్థం బస్టాండ్ నిర్మిస్తున్నట్లుగా జనగామ మున్సిపల్ కౌన్సిలర్ మల్లవరం అరవింద్ రెడ్డి తెలిపారు. శనివారం గ్రామంలోని చౌరస్తా వద్ద బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో బస్టాండ్ సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అందుకోసం తన తండ్రి జ్ఞాపకార్థం కీర్తిశేషులు రిటైర్డ్ టీచర్ మల్లవరం పాపిరెడ్డి జ్ఞాపకార్థం సుమారు 3 లక్షల వ్యయంతో ఈ బస్టాండును నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివద్ధి కొరకు తాను ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మల్లవరం పురుషోత్తం రెడ్డి, యాదన్న భాస్కర్ గౌడ్, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుందారంలో ధర్మ జాగరణ చైతన్య రథయాత్ర

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కుందారంలో ధర్మ జాగరణ సమితి జిల్లా ఆధ్వర్యంలో శనివారం హిందూ చైతన్య రథయాత్ర నిర్వహించారు. ఈకార్యక్రమంలో ధర్మజాగరణ జిల్లా సమితి అధ్యక్షుడు జివిలికపల్లి సత్యనారాయణ ప్రతినిధులు కొత్తనూరు లక్ష్మీనారాయణ నెల్లుట్ల జగదీశ్వర్రావు పూరి సోమేశ్వరరావు వడ్లూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్

చేరాలును చంపిన వ్యక్తిపై కేసు నమోదు..

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో శనివారం రాత్రి గోర్కాటి చేరాలును తీవ్రంగా కొట్టి మృతికి కారణమైన నిందితుడు బానోతు వెంకన్న పై మృతుని భార్య గోరుకాటి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పర్వత గిరి పోలీసులు తెలిపారు.

బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో జరుగు రైతు పండుగ బహిరంగ సభకు వర్ధన్నపేట నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమన, రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో కట్య్రాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్, జిల్లా నాయకులు నాంపల్లి రవి, మండల మహిళా నాయకురాలు తీగల సునీత, ఎస్సీ విభాగం మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, ఎస్సీ విభాగం మండల అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి,తదితరులు పాల్గొన్నారు.

మన అగ్రిటెక్‌ను సందర్శించిన కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ లోని మన అగ్రిటెక్‌ను శనివారం కరీంనగర్ జిల్లాకు చెందిన మహాత్మ జ్యోతిబాపూలే వ్యవసాయ కళాశాల విద్యార్థులు సందర్శించారు. ఈసందర్భంగా అగ్రిటెక్ లోని వ్యవసాయ పరికరాలను పరిశీలించి వాటి వివరాలను మన అగ్రిటెక్ ఎండీ పాషికంటి రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు మన అగ్రిటెక్‌లో ప్రదర్శనకు ఉంచిన వందల రకాల ఆధునిక వ్యవసాయ పనిముట్లను ఒక్కొక్కటిగా వీక్షించి వాటికి సంబంధించిన పూర్తి వివరాలను తమ పుస్తకంలో రాస్తూ పాశికంటి రమేష్‌ను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.

బండౌతాపురంలో పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-వర్ధన్నపేట

వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు వర్ధన్నపేట మండలంలోని బండౌతాపురంలో అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు గ్రామపంచాయతీ ఆవరణలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్ మాట్లాడుతూ ప్రజలు పౌర హక్కులు, చట్టాల పై అవగాహన పెంచుకోవాలన్నారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుపాలని తమ పరిధిలో వాటి పరిష్కార మార్గాలు చూపుతామన్నారు. ఈకార్యక్రమంలో వర్ధన్నపేట తహశీల్దార్‌తో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు బిర్రు మహేందర్, చంద్రమౌళి, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు సంబంధిత అధికారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు..

తహసీల్దార్ ముప్పు కృష్ణ



నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గత 14 సంవత్సరాలుగా నల్లబెల్లిలో విధులు నిర్వర్తించిన అటెండర్ సూదుల సమ్మయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ ముంపు కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, నల్లబెల్లి తహసీల్దార్ కార్యాలయంలో గత 14 సంవత్సరాలు ఎందరో తహసీల్దార్లకు సేవలు అందించిన సమ్మయ్యను ప్రతిఒక్కరూ గుర్తుపెట్టు కుంటారన్నారు. బదిలీపై వెళ్లిన నర్సంపేటకు వెళ్లిన తహసీల్దార్ రాజేష్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయం సమయపాలన పాటించే వ్యక్తి, తలలో నాలుకల అందరికీ సహాయ సహకారాలు అందిస్తూ మన్ననలు పొందిన వ్యక్తి అని కొనియాడారు. ఈసందర్భంగా సమ్మయ్యకు పూలమాలవేసి శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, మండలంలోని రేషన్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శి, సమ్మయ్య బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి 5వరకు బిజెపి నిరసన కార్యక్రమాలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు విజయోత్సవాలకు ధీటుగా బిజెపి నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల పేరుతో ప్రభుత్వం జరుపుతున్న కార్యక్రమాలకు ధీటుగా భారతీయ జనతా పార్టీ 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకునిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు.

విచారణ పేరుతో కాలయాపన చేస్తున్న అధికారులు

ఆర్ఎస్‌పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన అధికారులు కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నారని పర్వతగిరి మండలంలో ప్రజలు కొండెక్కికూస్తుంటే, కొంత మంది వివిధ శాఖల అధికారులు అక్రమానికి కొమ్ముకాసినందుకు తీసుకున్న ముడుపులు తిరిగి ఇవ్వలేం.. పూడ్చిన కెనాల్‌ను తిరిగి తీయలేమనే విధంగా కబ్జాదారులకు అధికారులు కొమ్ము కాస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆర్ఎస్‌పీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ విమర్శించారు. పర్వతగిరి మండల కేంద్రంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.ఎస్సారెస్పీ కెనాల్ పై అక్రమణ పై ఫిర్యాదు చేసిన దానిపై అధికారులు విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.మండలం లోని కల్లెడ గ్రామంలోనే దాదాపు రెండు ఎకరాలకు పైగా ఎస్సారెస్పీ కెనాల్ భూమిని కబ్జాతో దండిగా సంపాదిస్తున్న భూ బకాసూరులను మండల ప్రజలు చోటా మోటా రాజకీయ నాయకులు హోటల్స్ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో గుసగుసలాడుతున్నారని పేర్కొన్నారు. ప్రజావాణిలో ఎస్సారెస్పీ ఆక్రమణపై ఫిర్యాదు చేసిన దానిపై తక్షణమే స్పందించి పూడ్చిన ఎస్సారెస్పీ కెనాల్‌ను తీయించి, కెనాల్ ను పూడ్చిన వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని శివాని

అభినందించిన మండల విద్యాశాకాధికారి లింగారెడ్డి

నవతెలంగాణ-పర్వతగిరి

నర్సంపేట డివిజన్‌లోని శివాని పబ్లిక్ స్కూల్‌లో లో జరిగిన జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ సైన్స్ ఫేర్ ఎగ్జిబిషన్‌లో పర్వతగిరి మండలంలోని రోళ్లకల్ పాఠశాలకు చెందిన మడ్డి శివాని రాష్ట్ర స్థాయికి ఎంపిక అయింది. ఈసందర్భంగా మండల విద్యాశాకాధికారి జి.లింగారెడ్డి, పర్వతగిరి పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబులు విద్యార్థినిని అభినందించారు. త్వరలో కామారెడ్డి జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఇన్స్‌ఫైర్ పోటీలలో చక్కని ప్రదర్శన చూపి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రోళ్లకల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

జూనియర్ సివిల్ జడ్జీ మట్ట సరిత

నవతెలంగాణ-తొర్రూరు

డిసెంబర్ 14న స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని జూనియర్ సివిల్ జడ్జీ మట్ట సరిత అన్నారు. శనివారం జాతీయలోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈజాతీయలోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా పోలీసులు చొరవ చూపాలని ఆమె కోరారు. రాజీమార్గమే రాజమార్గమని కక్షిదారులకు వివరించాలని కేసులను సులభంగా సత్వరమే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అత్యధిక కేసుల పరిష్కారానికి ఆయా పోలీస్ స్టేషన్లలో వివిధ బృందాలను ఏర్పాటు చేసి పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ఈకార్యక్రమంలో తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్, సీఐ జగదీష్, మరిపెడ సీఐ రాజ్‌కుమార్, కోర్టు పరిధిలో గల ఎస్సైలు, ఎక్సైజ్ ఎస్సైలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకాల మోసాలను అరికట్టాలి: ఎఐకేఎంఎస్

నవతెలంగాణ-కొత్తగూడ

అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మండల కార్యవర్గం ఆధ్వర్యంలో మండలంలోని ముస్మి, ఎదుల్లపల్లి, గోవిందాపురం, పొగుళ్లపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతినిధి బృందం శనివారం సంద ర్శించారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకాల పేరుతో, తేమ, మట్టి తాలు పేరుతో 40 కేజీలు కాకుండా అదనంగా 800 గ్రాముల నుండి కిలోన్నర వరకు రైతుల వద్ద నుండి తీసుకోవడం సరైంది కాదని కాంట అయినా ధాన్యంకు మూడు రోజుల వ్యవధిలో డబ్బులు వేసే



విధంగా చూడాలని దానితో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం ప్రకారంగా బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలని, లారీలను బస్తాలను టార్పాలిన్ కవర్స్, విద్యుత్ సదుపాయం, మంచినీటి సౌకర్యాలను, కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. మిల్లు యాజమాన్యాలు కూడా నూక పేరుతో రైతుల వద్ద నుండి అదనంగా తీసుకునే విధానాన్ని అరికట్టాలని వారన్నారు. బస్తాలకు ముద్రలు వేసే బాధ్యతను రైతులు కాకుండా అన్ని కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బూర్క వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్, సహాయ కార్యదర్శి, గజ్జి సోమన్న, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి శ్రీశైలం, భారత కార్మిక సంఘాల సమైక్య ఏరియా కమిటీ కార్యదర్శి పసునూరి.రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్ ఫోటోగ్రాఫర్ షేక్.ఫక్రూద్దీన్ అమెరికా హానర్ అవార్డు ప్రధానం..

నవతెలంగాణ -మరిపెడ

ప్రతిష్టాత్మక అమెరికా హనర్ అవార్డ్‌ను మరిపెడ ఆర్ట్ ఫోటోగ్రాఫర్ షేక్ ఫక్రూద్దీన్ అందుకున్నారు. శనివారం వరల్డ్ ఫోటోగ్రఫీ డే 2024 సందర్భంగా ఇమేజ్ కొలీగ్ సొసైటీ అమెరికా వారు ప్రకటించిన అవార్డ్‌ను 132వ ప్రపంచ పిక్టోరియల్ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన కార్యక్ర మంలో ఈఅవార్డును ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ కె.రామ్ మోహన్‌రావు అందజేశారు. ప్రపంచ వ్యాప్తంగా 28 మందికి అలాగే మన భారతదేశం లో 11 మంది ఫోటోగ్రాఫర్లకు అవార్డులను ఇమేజ్ కొలీగ్ సొసైటీ అమెరికా (ఐసీఎస్) ప్రకటించింది. ఈ కార్యక్రమాన్ని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ విభాగం వారు నిర్వహించారు. ప్రతిష్టాత్మక అవార్డ్ అందుకోవడం తో ఫోటోగ్రఫీ మిత్రులు, బంధువులు ఫక్రూద్దీన్‌ను అభినం దించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ప్రొఫెసర్ రామ్‌మోహనరావు, చైర్మన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రొపెసర్ కె.గంగాధరరావు, వైస్-ఛాన్సలర్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొపెసర్ కె.రత్న, శీలా మణి,సెక్టార్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ జి.సింహాచలం, రిజిస్ట్రార్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎం.సురేష్ కుమార్,



ప్రిన్సిపాల్, ఎఎన్‌యూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, కామర్స్ అండ్ లా డాక్టర్ జె.మధుబాబు,హెడ్ జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ విభాగం జర్నలిజం మాస్ కమ్యూనికేషన్, ఫోటోగ్రఫీ అధ్యాపకులు రెండు రాష్ట్రాలకు చెందిన ఆర్ట్ ఫోటోగ్రాఫర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

నిమోనియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్

నవతెలంగాణ-మహబూబాబాద్

నిమోనియా పట్ల అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్ అన్నారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డాక్టర్ జి.మురళీధర్ నిమోనియా లక్షణాలను గుర్తించే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నిమోనియా అంటే ఊపిరితిత్తులలో క్రిముల ఇన్ఫెక్షన్ల వల్ల వచ్చే వ్యాధి అని, నిమోనియా ఒక తీవ్రమైన వ్యాధి మనదేశంలో ఐదేళ్లలోపు పిల్లలు మరణాలకు ఇదే ప్రధాన కారణమన్నారు. అందుకే ఇంటి వద్ద వైద్యంతో సమయాన్ని వృధా చేయవద్దని నిమోనియా లక్షణాలను కనిపించిన వెంటనే బిడ్డను ఆరోగ్య కార్యకర్త లేదా ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని, నిమోనియా యొక్క లక్షణాలు ముఖ్యంగా దగ్గు, జలుబు ఎక్కువ కావడం, వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకునేటప్పుడు పక్కటెముకలు కదలడం లేదా ఛాతి లోనికి పోవడం తీవ్రమైన జ్వరం, నిమోనియా యొక్క తీవ్రమైన లక్షణాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమీల, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సారంగం, హెల్త్ ఎడ్యుకేటర్స్ కేవీ రాజు, గీత, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఎ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రైతు పండుగ వేడుకలు

నవతెలంగాణ-పెద్దవంగర:

రైతు పండుగ వేడుకలు మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు హాజరయ్యారు. మండల వ్యవసాయ అధికారి గుగులోతు స్వామి నాయక్ ఆధ్వర్యంలో రైతులతో పాటు, తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వీక్షించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు ప్రభుత్వమని, రైతులకు రుణమాఫీ, వరి ధాన్యానికి రూ.500 బోనస్, మద్దతు ధరలతో పంటల కొనుగోళ్ల రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఏఈవోలు యశస్వినీ, విశ్వశాంతి, రవి, రైతులు పాల్గొన్నారు.

మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని మాలల ముత్యాలమ్మ తల్లి కళా ప్రాంగణంలో మాల మహానాడు సంఘం అధ్యక్షుడు నాగేల్లి సుధీర్ బాబు సంఘం నాయకులతో నేడు(ఆదివారం) సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహ గర్జన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామన్నారు. మాల ఉపకులాలకు చాలా అన్యాయం జరుగుతుందని, మాలలు 30 లక్షలు ఉన్నారని, వారిని చిన్నచూపు చూస్తున్నారన్నారు. ఐక్యత కోసం, ఆత్మగౌరవం కోసం హైదరాబాద్‌లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. మాలల సింహ గర్జనసభకు ప్రతి ఒక్కరూ తరలివచ్చి ఐక్యమత్యాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు చాటాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు దార్ల రామ్మూర్తి, బేతమల్ల చంద్రయ్య, పప్పుల వెంకన్న, మోటమారి యాకసాయిలు, నాగేల్లి వెంకన్న, పగిడిపల్లి ప్రభుదాస్, బేతమల్ల మనోజ్, ఉబ్బని సాంబయ్య, దేవేందర్, కొమురయ్య, సిద్దు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు యూనిఫామ్స్ పంపిణీ..

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఖిలా వరంగల్ 37వ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందికి శనివారం కార్పొరేషన్ నుండి వచ్చిన 2 జతల యూనిఫామ్స్‌ను కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ అందించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు అన్ని కాలాలకు తట్టుకొని విధి నిర్వహణలో ప్రజలకు సేవ చేస్తున్నారని వారికి ప్రభుత్వం నుండి మహిళలకు రెండు చీరలు, పురుషులకు రెండు జతల బట్టల యూనిఫామ్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ రవిరాజా, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు బోయిని దూడయ్య, నాయకులు బెడద వీరన్న, సంగరాబోయిన చందర్, ఆరసం రాంబాబు, బంగారి శ్రీనివాస్, కేశవరాజు, ప్రతాప్, సుధాకర్, రాజమల్లు, శ్రీనివాస్ జవాన్లు, మైదం హరినాథ్, రూపారాణి, దశరథ్, శ్యామ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ..

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ అడిషనల్ ఎస్పీ చెన్నయ్య చేతుల మీదుగా శ్రీ చైతన్య విద్యార్థిని విద్యార్థులకు నాసా కిట్స్ వితరణ చేశారు. శనివారం. స్థానిక కృష్ణ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్‌లో గల విద్యార్థిని విద్యార్థులకు నేషనల్ ఏరో నాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ప్రాజెక్టులో పాల్గొన్న కిట్స్ వితరణ చేయడం జరిగింది. పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ శ్రీ చైతన్య అంటేనే విద్యార్థినివిద్యార్థులకు, వారి భవిష్యత్తుకి ఒక భరోసా అని, ఇందులో చదివే విద్యార్థిని విద్యార్థులకు అద్భుతమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. ఉపాధ్యాయుల సూచనల మేరకు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆమార్గంలో పయనించే ఉత్తమ విద్యార్థులు, వారిని పాల్గొనేలా చేసినందుకు యాజమాన్యాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ మాధుర్, కో-ఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నరేష్ , సి-ఇంచార్జ్ లక్ష్మీనారాయణ , ప్రైమరీ ఇన్‌ఛార్జ్‌లు రాఫత్, సుష్మిత, ఏవో సుధాకర్ , పీఈటీలు యాకన్న పాల్గొన్నారు.

అవయవ దానం.. మరొకరికి పునర్జన్మ..

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు టీచర్స్ కార్యదర్శి సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర:



అవయవ దానంతో మరొకరికి పునర్జన్మ లభిస్తుందని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు టీచర్స్ ప్రధాన కార్యదర్శి వెలిదె సురేష్‌కుమార్ అన్నారు. జాతీయ అవయవ దానం దినాన్ని పురస్కరించుకుని వడ్డెకొత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసులతో కలిసి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అవయవ దానంపై ప్రజల్లో అవగాహన మరింత పెరగాలన్నారు. అవయవ దానం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు. సమాజానికి మంచి చేయాలన్న ఆలోచన కలగాలని, అవయవ దానంతో మరికొందరి జీవితాలలో వెలుగు నింపవచ్చునని, దీనిపై ప్రజల్లో ఇంకా అవగాహన కలగాలని చెప్పారు. కొన్ని మత ఆచారాలు అవయవ దానం చేస్తే జీవుడు దైవంలో ఐక్యం కాదన్న అపోహ ఉందని, కానీ మనిషి ప్రాణం నిలబెడితే ఆదైవం కూడా అనుగ్రహిస్తాడని చెప్పారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటయ్య, సుధాకర్, విజయ్, అనిత, పాఠశాల ఉపాధ్యాయులు బి.సురేంద్ర కుమార్, ఎం.పద్మ, కె.రమేష్, కె.రవి, పి.శ్రీధర్, కె.దయాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలి



నవతెలంగాణ-కొత్తగూడ

వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ శనివారం పీడీఎస్‌యూ ఇతర వామపక్ష విద్యార్థి సంఘాల అధ్యర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిన ప్రభుత్వ పాఠశాల బంద్‌లో భాగంగా మండల కేంద్రం వ పోగుళ్లపల్లి, ఓటాయి విద్యా సంస్థలలో బంద్ నిర్వహించారు. ఈసందర్భంగా పీడీఎస్‌యూ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఫుడ్ పాయిజన్‌తో 51 మంది విద్యార్థులు చనిపోయారని, ముఖ్యంగా గురుకుల, కేజీబీవీ ఆశ్రమ పాఠశాలు, ప్రభుత్వ స్కూల్స్‌లో తరచుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయని, నాణ్యమైన పోషక ఆహారం పెట్టాడటం లేదని, సంబంధిత విద్యాశాఖ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సరైంది కాదని, ఫుడ్ పాయిజన్‌తో చనిపోయిన విద్యార్థులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, మధ్యాహ్నం భోజనం బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు శ్రావణ్, వినయ్, రవి, సూర్య, రజిత, అనిత, అశ్విని, కోమల, తదితరులు పాల్గొన్నారు.

మృతునికి కుటుంబానికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని తురుకల సోమారం గ్రామ పరిధిలోనిలోని అజ్మీరా తండాలో శనివారం అనారోగ్యంతో మరణించిన బానోతు భీక్య కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ పరామర్శించి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీ మహ్మద్ అలీ, మైనార్టీ సెల్ మండల నాయకులు ఎస్‌కే.అక్బర్ పాషా, ఎస్సీ సెల్ నాయకులు చల్ల వెంకన్న, సోమారం మాజీ సర్పంచ్ రేణుక నాగయ్య, అజ్మీర సుధాకర్, బానోతు ఈర్య, అజ్మీరా భీమా, మోత్య నాయక్, నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ సతీష్‌కు అశ్రునివాళి

శోకసంద్రమైన డోర్నకల్

హృదయ విదారకంగా రోదించిన తల్లి,భార్య

గంటల తరబడి సాగిన అంతిమయాత్ర

జాతీయ జెండాలతో వీడ్కోలు..



నవతెలంగాణ -మరిపెడ

గత 11 ఏండ్లుగా దేశ సరిహద్దుల్లో పహారా కాస్తు రక్షణలో నిమగ్నమైన కొదిరిపాక సతీష్ (34) గుండెపోటుతో గురై బుధవారం పశ్చిమ బెంగాల్ బాగ్ డోగ్రా ఆర్మీ ఆస్పత్రిలో మృతి చెందాడు. శనివారం డోర్నకల్‌లో ఆయన స్వగృహానికి ఆర్మీ అధికారులు భౌతికకాయాన్ని మోసుకొచ్చి ఇంటి ముందు వేదికపై ఉంచగా తల్లి ఎల్లాబాయి, సోదరుడు వెంకటేష్, భార్య లక్ష్మి గుండెలవిసేలా రోధించారు. అనంతరం అశేష జనవాహిని మధ్య ఇంటి నుంచి అంతిమ యాత్రగా వెళ్లి స్మశాన వాటికలో ఆర్మీ అధికార సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు. తొలుత ఎమ్మెల్సీ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు జాతీయ జెండాలు చేతబూని పుష్ప వర్షం కురిపించి, కన్నీటి నివాళులర్పించారు. అమరుడా సతీష్ మళ్లీ పుడతావా అంటూ దు:ఖించారు. నేలరాలిన పువ్వా. నువు మళ్లీ పూయలేవా ఏ దారిన వస్తావో సతీష్ పాటలతో బరువెక్కిన హృదయాలతో చమర్చిన కళ్లతో వీడ్కోలు పలికారు. అశేష జనవాహిని నడుమ అంతిమయాత్ర ముగిసింది.

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

జిల్లా అధికార ప్రతినిధి మహేష్

నవతెలంగాణ-తొర్రూరు

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని జాతీయ మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమళ్ల మహేష్ అన్నారు. డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం డివిజన్ కేంద్రంలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు గారా అనిల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మహేష్ మాట్లాడుతూ సింహ గర్జన సభకు భారీగా తరలిరావాలని కోరారు. ఈసమావేశంలో జిల్లా యూత్ నాయకులు యనమాల రాకేష్, తొర్రూరు మండల అధ్యక్షులు అనపర్తి నగేష్, మండల నాయకులు రాయిపల్లి రవి, శ్రీనివాస్, గార సాయిలు తదితరులు పాల్గొన్నారు.

14 మందికి ఉద్యోగాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శ్రీ సాయి అగ్రి టెక్నాలజీస్ మహబూబాబాద్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ స్టాఫ్, మార్కెటింగ్ సేల్స్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయుటకు నవంబర్ 30వ జాబ్ మేళా నిర్వహించారు. ఈమేళాకు 65 మంది హాజరుకాగా సంస్థ మేనేజర్ సందీప్ ఇంటర్వ్యూ తీసుకోగా 14 మందిని ప్రాథమికంగా ఎంపిక చేసారని జిల్లా ఉపాధి అధికారి టి.రజిత తెలిపారు.

మాటేడు రైతు వేదికలో రైతు పండగ సంబరాలు

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మహబూబ్‌నగర్ జిల్లా లో జరిగిన 'రైతు పండుగ' సంబరాలను శనివారం మండలంలోని మాటేడు గ్రామంలో రైతులు వీక్షించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన డిజిటల్ తెరపై రైతు పండుగ సంబరాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రుల ప్రసంగాలను రైతులు వీక్షించారు. రూ. 2లక్షల రుణమాఫీ చేస్తున్నట్లు, రైతుబంధు తరహాలో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా రైతు భరోసా కు పటిష్ట విధానాలను రూపొందిస్తుందని ముఖ్యమంత్రి తెలపడంతో మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ.భాస్కర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్, ఏఈవోలు భరత్ చంద్ర, వినయ్ వర్మ మానస, ఆమని, ప్రవళిక, మడిపల్లి, మాటేడు, పత్తేపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, మహేష్, ప్రభాకర్‌రెడ్డి, రైతులు సెగ్యం సురేందర్, శ్రీధర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, అశోక్, కె.యాకన్న, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మరిపెడ



విద్యారంగ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బంద్‌ను విజయవంతం చేయాలని యుఎస్ఎఫ్ఐ నాయకులు వీరబాబు అన్నారు. శనివారం మరిపెడ మండలంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు వీరబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో గురుకులాల్లో, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మధ్యాహ్నం మిడ్ డే మిల్స్ లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవడం వలన విద్యార్థులు దాదాపు 42 మంది విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ కారణంగా చనిపోయిన కారణంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కూడా యూఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో విద్యాసంస్థలకు బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈబంద్‌ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు న్యాయం జరగాలని, న్యాయమైన మధ్యాహ్న భోజనం పకడ్బందీగా నిర్వహించాలని, కలుషితమైన ఆహారంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని బంద్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈబంద్ ఇంతటితోటి ఆగదని రాబోయే పది రోజుల్లో విద్యారంగ సమస్యలపై పోరాడుతామన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు రాఖీ, ప్రణయ్, సుధీర్, సందీప్, అక్షితు, రాము, ప్రణయ్, సిద్దు, రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి టీపీఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ- పర్వతగిరి

మండలం లోని అనంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొత్తపెల్లి సదానందం తండ్రి కొత్తపెల్లి లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం మృతుడి కుటుంబాన్ని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, నాయకులు మంద రవీందర్, అల్లాడి అనిల్, మందస్వామి లు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పింగిలి వెంకట్‌రెడ్డికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

హసన్‌పర్తి మండలంలోని పెంబర్తి గ్రామం హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకటరెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా శనివారం పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ పర్వతగిరి మండల అధ్యక్షులు భాస్కర్‌నాయక్, దూపతండా గ్రామ పార్టీ అధ్యక్షులు తిరుపతి, గుగులోత్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు చందు, పొద్దుటూరు మండల యువజన కాంగ్రెస్ నాయకులు నరెడ్ల సంతోష్, బానోతు నవీన్ నాయక్‌లు పాల్గొన్నారు.